
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# మేజిక్కా.. హ్యాట్రిక్కా!?

## నెల రోజుల ఉత్కంఠకు తెరపడేది నేడే



తెలంగాణ ప్రజలు మార్పునకే ఓటేశారా!? తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎట్టకేలకు ఈసారి ఆదరించారా!? కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందా!?
కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారా!? హ్యాట్రిక్ సాధించిన తొలి దక్షిణాది సీఎంగా నిలుస్తారా!? వరుసగా మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధిస్తుందా!?

- అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో షురూ
- 11.30 గంటలకల్లా స్పష్టం కానున్న ట్రెండ్
- ఫలితాల వెల్లడికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

ఎన్నెన్నో ప్రశ్నలు.. ప్రతి ఒక్కరి మదిలో ఎంతో ఉత్కంఠ! అన్నిటికీ సమాధానం ఆదివారం! మరికొద్ది గంటల్లోనే ఫలితాలు వెలువడనున్నాయి! క్రమక్రమంగా ఉత్కంఠకూ తెరపడనుంది!! అయితే.. "మనం 69 స్థానాల్లో గెలుస్తున్నాం! మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది" అంటూ పార్టీ కార్యకర్తల ఎదుట కేసీఆర్ భరోసా వ్యక్తం చేస్తే.. ఎన్నికైన ఎమ్మెల్యేలను ఎక్కడ కేసీఆర్ కొనేస్తారోననే భయంతో ప్రతి వ్యూహాన్ని కాంగ్రెస్ సిద్ధం చేసుకుంది! అభ్యర్థులను మధ్యాహ్నానికల్లా హైదరాబాద్‌కు తీసుకొచ్చి క్యాంపులకు తరలించే సన్నాహాలు చేస్తోంది! హంగ్ వస్తే ట్రబుల్ షూటింగ్‌కు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను రంగంలోకి దించింది!!

**బీజేపీ ఈసారి డిపాజిట్లను దాటి ముందుకు వెళుతుందా!? ఫలితాల్లో ఆ పార్టీకి సింగిల్ డిజిట్టేనా!? లేక, డబుల్ డిజిట్‌కు చేరే అవకాశాలూ ఉన్నాయా!?**

**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** ఎన్నికల ఉత్కంఠకు మరి కొద్ది గంటల్లో తెరపడనుంది. తెలంగాణలో ఈసారి అధికారం ఏ పార్టీకి దక్కనుందన్న అంశంపై స్పష్టత రానుంది. అభ్యర్థుల భవితవ్యం తేలనుండడంతో విజేతలు, పరాజితులు ఎవరన్నది తేలిపోనుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబరు 9న ఎన్నికల సైరన్ మోగగా, డిసెంబరు 3న ఫలితాల వెల్లడితో ఎన్నికల క్రతువు ముగియనుంది. ఈ మేరకు ఫలితాలను వెల్లడించేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల పరిధిలో 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటిలో 1,798 టేబుళ్లపై 2,417 రౌండ్లలో ఫలితాలను వెల్లడించనుంది. ఒక్కో నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లను ఏర్పాటు

మిగతా 4లో

# 69 స్థానాలు ఖాయం

- కౌంటింగ్ కేంద్రాల్లో ఉండండి
- అప్రమత్తంగా వ్యవహరించండి
- ఎన్నికలపై ఎగ్జిట్ పోల్స్ తప్పు
- ఎగ్జాక్ట్ పోల్స్‌లో మనదే గెలుపు
- పార్టీ నేతలతో సీఎం కేసీఆర్
- సంబురాలకు సిద్ధమవ్వండి
- కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు



**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** "అరవై స్థానాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ గెలుస్తున్నాం. మరో 18 స్థానాల్లో గట్టి పోటీ ఉంది. మొత్తానికి 69 స్థానాల్లో మనదే విజయం" అని బీఆర్ఎస్ చీఫ్, సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఆదివారం జరగనున్న కౌంటింగ్ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలను చూసి కంగారు పడొద్దని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఎగ్జిట్ పోల్స్ పూర్తిగా తప్పని, ఎగ్జాక్ట్ పోల్స్ వేరేగా ఉంటాయని చెప్పారు. "మరోసారి బీఆర్ఎస్ గెలుస్తుంది. ప్రజాతీర్పు

మిగతా 3లో

# సింగిల్ డిజిటా? డబుల్ ధమాకానా?



- ఫలితాలపై బీజేపీలో ఉత్కంఠ.. ముగ్గురు ఎంపీల సత్తా తేల్చే ఫలితాలు
- రెండంకెలు సాధించి హంగ్‌లో కీలక పాత్ర పోషిస్తామని తొలుత అంచనాలు
- క్షేత్రస్థాయి సమాచారం, ఎగ్జిట్‌పోల్స్‌తో పదిలోపే రావచ్చని ప్రస్తుత భావన
- గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడిస్తానన్న ఈటల శపథంపై ఆసక్తి
- కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై వెంకట రమణారెడ్డి గెలిస్తే సంచలనం
- మిత్రపక్షంగా బరిలో దిగిన జనసేన బోణీ కొట్టేనా?

**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** ఎన్నికల ఫలితాలపై బీజేపీలో ఉత్కంఠ నెలకొంది. పార్టీ సింగిల్ డిజిట్‌కుపరిమితమవుతుందా?

మిగతా 2లో

## అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

### 6,000 మందికి ఆహ్వానాలు



**అయోధ్య, 2 డిసెంబర్ :** యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు

మిగతా 3లో

## కౌంటింగ్‌కు 23 వేల మందితో భద్రత

- పటాకులు.. మద్యంపై నిషేధం
- రేపు ఉదయం వరకూ అమలులో కోడ్
- రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్
- డీజీపీ అంజనీకుమార్ వెల్లడి



**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** తెలంగాణవ్యాప్తంగా కౌంటింగ్

మిగతా 3లో

# నీటి విడుదల ఆపండి

- నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఏపీ దౌర్జన్యం..
- కుడికాలువకు నీటి విడుదల అడ్డుకోండి
- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు తెలంగాణ లేఖ
- రంగంలోకి కేఆర్ఎంబీ, కేంద్ర అధికారుల బృందం
- డ్యామ్‌ను సందర్శించి నీటి విడుదల ఆపాలని ఆదేశం
- తొలుత ససేమిరా అన్న ఆంధ్రప్రదేశ్ అధికారులు
- ఎట్టకేలకు నాగార్జునసాగర్ 5వ గేటు మూసివేత
- డ్యామ్ వద్దకు చేరుకొన్న సీఆర్పీఎఫ్ బలగాలు
- ఏపీ వైపు నుంచి బలగాలను రానివ్వని అధికారులు
- తెలంగాణ రాష్ట్రం వైపు నుంచి సీఆర్పీఎఫ్ స్వాధీనం

**6న తెలంగాణ, ఏపీ అధికారులతో కేంద్రం భేటీ**



**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకుపోవటాన్ని వెంటనే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)ను డిమాండ్ చేసింది. ఈ మేరకు కేఆర్ఎంబీకి శనివారం లేఖ రాసింది. డ్యామ్‌పై యథాతథస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించినా ఏపీ పాటించడం లేదని ఆరోపించింది. పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాలను డ్యామ్‌పై నుంచి ఉపసంహరించుకోలేదని తెలిపింది. ఇప్పటికీ కుడి కాలువ ద్వారా నీటిని మళ్లిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేసింది. వెంటనే జోక్యం చేసుకొని నీటి తరలింపును ఆపాలని, డ్యామ్‌పై యథాతథస్థితిని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ

మిగతా 2లో

## గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

### 178 మంది పాలస్తీనా ప్రజల మృతి



**గాజా, డిసెంబర్ 2:** హమాస్‌తో ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన వెంటనే గాజాపై ఇజ్రాయెల్

మిగతా 6లో

## 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

### ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్న కేంద్రం



**యదార్థవాది, న్యూఢిల్లీ, 2 డిసెంబర్ :** ఈ నెల 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ

మిగతా 4లో

## పిఠాపురంలో లోకేష్ పాదయాత్ర



**యదార్థవాది, పిఠాపురం, 2 డిసెంబర్ :** తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర పిఠాపురం నియోజకవర్గంలోకి చేరుకుంది. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంవద్ద తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్.ఎన్.వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో,తీన్మార్ డప్పులు,

మిగతా 5లో



యదార్థవాది, సత్తుపల్లి - 2, డిసెంబర్ : సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్లో షార్ట్ సర్క్యూట్ అయింది. శనివారం మధ్యాహ్నం 12:30 కు విద్యుత్ ఓవర్ లోడ్ తో ఇలా జరిగిందని చెప్తున్నారు. దీంతో అప్పటికప్పుడే సిబ్బంది అప్రమత్తమవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో డయాలసిస్ సెంటర్లో మంటలు చెలరేగాయి. హాస్పిటల్ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం మధ్యాహ్నం సమయంలో విద్యుత్ ఓవర్ లోడ్ వల్ల ఈ పరిణామం చోటుచేసుకుందని చెప్తున్నారు. ఆ సమయంలో అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ కిరణ్, కృష్ణ అప్రమత్తమై సమయస్ఫూర్తితో ఫైర్ ఎక్స్టింగ్ మిషన్ తీసుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పుడు డయాలసిస్ సెంటర్లో 5 గురు కి డయాలసిస్ నడుస్తుందని డాక్టర్లు చెప్పారు. ఆ మంటలు రేగిన సమయంలో వారి వెంట అటెండెన్స్, సిబ్బంది మొత్తం 20 మంది ఉన్నాట్లు తెలిసింది. డయాలసిస్ జరిగే వారికి కార్బన్ డయాక్సైడ్ ఎక్కువై శ్వాసకు కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. దింతో అక్కడే ఉన్న సిబ్బంది మోహన్ అశోక్, శ్రీనివాస్ రావు లు అప్రమత్తమై ఒక కిటికీ అద్దాన్ని పగలగొట్టడంతో పెషేంట్లకు శ్వాస అంది అపాయం నుంచి బయటపడ్డారని తెలుస్తుంది. సమయస్ఫూర్తితో వివరించిన వైద్యులు కిరణ్, కృష్ణ ను హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

## నడిరోడ్డు మీద గోడ నిర్మాణం

యదార్థవాది, గుంటూరు 2, డిసెంబర్ : ఇద్దరి మధ్య గొడవలు గ్రామానికి పాకింది. ప్రత్యర్ధులిద్దరి ఘర్షణ నేపథ్యంలో నడిరోడ్డుపై గోడను కట్టేశారు. నడిరోడ్డుపై గోడను కట్టిన ఘటన శావల్యాపురం మండలంలో చోటు చేసుకుంది. కారుమంచిలో కిలారు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ల మధ్య కొన్నేళ్లుగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అందులోనూ వారి ఇల్లు ఎదురెదురుగా ఉన్నాయి. ఈ క్రమంలో మరోసారి గొడవ జరగడంతో సీసీ రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఎంత విభేదాలు ఉంటే రహదారిపై గోడను నిర్మించాలా అని నివ్వెరపోతున్నారు.

## సింగిల్ డిజిటా? డబుల్ ధమాకానా?

(మొదటి పేజీ తరువాయి భాగం)

హంగ్ వచ్చేలా డబుల్ డిజిట్ సాధిస్తామా? మిత్రపక్షం జనసేన బోణీ కొట్టేనా?.. అన్న దానిపై కమలం పార్టీలో జోరుగా చర్చ సాగుతోంది. ఏదేమైనా, గత ఎన్నికలతో పోలిస్తే గౌరవప్రదమైన స్థాయిలో ఓట్లు, సీట్లు సాధిస్తామన్న ధీమా మాత్రం బీజేపీ ముఖ్యనేతల్లో వ్యక్తం అవుతోంది. గత ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క స్థానానికే పరిమితమైన సంగతి తెలిసిందే. ఈసారి పోలింగ్ అనంతరం, తమకు గట్టి పట్టున్న ప్రాంతాలలో అక్కడి నేతల నుంచి క్షేత్రస్థాయి సమాచారాన్ని బీజేపీ నాయకత్వం సేకరించింది. 10-15 సీట్లతో తమకు డబుల్ డిజిట్ వస్తుందని తొలుత భావించినా, శనివారం నాటికి పరిస్థితి కొంత గడ్డుగా అనిపించిందని బీజేపీ ముఖ్యనేత ఒకరు వెల్లడించారు. సింగిల్ డిజిట్కే పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తోందన్నారు. అన్ని సర్వే సంస్థలు కూడా ఇదే తరహా ఫలితాన్ని వెల్లడించాయని ఆయన ఉదహరించారు. అయితే, ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్న ఫలితం తమకు మరిన్ని సీట్లు అందిస్తున్న ఆశాభావంతో ఉన్నామని మరో ముఖ్య నేత చెప్పారు. సర్వేలైనా, ఎగ్జిట్పోల్స్ అయినా.. ఒక్కోసారి అంచనాలు తప్పుతాయని, గతంలో కూడా అలా జరిగిన సందర్భాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

కాగా, బీజేపీ నుంచి ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంపీలు బరిలోకి దిగిన నేపథ్యంలో వారిలో ఎవరి సత్తా ఎంత అన్నది కూడా ఆదివారం నాటి ఫలితాలతో తేలుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కరీంనగర్ నుంచి బండి సంజయ్, కోరుట్ల నుంచి ధర్మపురి అరవింద్, బోథ్ నుంచి సోయం బాపూరావు పోటీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ హుజూరాబాద్తోపాటు గజ్వేల్ నుంచి పోటీకి దిగిన నేపథ్యంలో, ఈ రెండు స్థానాల్లో ఫలితం మరింత ఉత్కంఠగా మారిందని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. హుజూరాబాద్ నుంచి ఈటల రెండోసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ పడ్డారు. రెండేళ్ల కిందట అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన తొలిసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈసారి హుజూరాబాద్తోపాటు గజ్వేల్ను కూడా ఈటల ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. తాను గజ్వేల్ నుంచి బరిలోకి దిగుతానని, సీఎం కేసీఆర్ను ఓడించి తీరుతానని దాదాపు ఏడాది కిందటే ఈటల చేసిన ప్రకటన అప్పట్లో సంచలనం సృష్టించింది. దీంతో గజ్వేల్ ఫలితం ఈటల ప్రతిష్ఠకు సవాల్గా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు, కామారెడ్డి నుంచి బరిలో దిగిన బీజేపీ సీనియర్ నేత, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ వెంకట రమణారెడ్డి తన విజయంపై ధీమాతో ఉన్నారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డిలపై విజయం సాధిస్తే జెయింట్ కిల్లర్గా ఆయన సంచలనం సృష్టిస్తారు.

### 8 సీట్లలో జనసేన పోటీ

తమతో పొత్తు పెట్టుకున్న జనసేనకు ఎన్ని సీట్లు, ఓట్లు వస్తాయన్నది కూడా బీజేపీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఎన్నికల్లో జనసేనకు బీజేపీ 8 నియోజకవర్గాలు కేటాయించిన సంగతి తెలిసిందే. కూకట్పల్లి, తాండూరు, కోదాడ, వైరా, అశ్వారావుపేట, నాగర్కర్నూల్, ఖమ్మం, కొత్తగూడెం స్థానాల్లో జనసేన అభ్యర్థులకు మద్దతుగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్తో పాటు బీజేపీ జాతీయ నాయకత్వం కూడా విస్తృతంగా ప్రచారం చేసింది. ఈ నేపథ్యంలో, జనసేన బోణీ కొడుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : ఉద్యోగులకు అందాల్సిన మూడు కరువు భత్యా(డీఏ)ల్లో ఒక డీఏ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ)కి లిఖితపూర్వక సమాచారం ఇచ్చింది. 1.7.2022, 1.1.2023, 1.7.2023 కాలాలకు సంబంధించి ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్లకు మూడు డీఏలు పెండింగ్లో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కాలాలకు సంబంధించిన మూడు డీఏల మొత్తం 12 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు విడుదల చేసింది. రాష్ట్ర ఉద్యోగులకు ఒక్కో డీఏకు 3.64 శాతం చొప్పున 10.92 శాతం రావాల్సి ఉంది. దీన్ని వెంటనే విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చారు. ఎన్నికల ముందు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వం యోచించింది. దీనికి అనుమతించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. నవంబరు 30న జరిగిన పోలింగ్కు ముందు ఈసీ అనుమతి ఇస్తుందని ప్రభుత్వం ఆశించింది. కానీ... డీఏల విషయంలో ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకవేళ పోలింగ్కు ముందు అనుమతి లభించినట్లయితే వెంటనే ప్రభుత్వం ఉద్యోగుల వేతనాల్లో డీఏను కలిపేది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈసీ ఒక్క డీఏ (1.1.2022కు సంబంధించిన 3.64 శాతం) విడుదలకు ఓకే చెప్పింది.




### జనవరిలోనే చెల్లింపు!

ఈసీ అనుమతించిన డీఏ ఇప్పుడే ఉద్యోగులకు అందే అవకాశాలు లేవు. జనవరిలో చెల్లించే డిసెంబరు నెల వేతనంతో కలిసి వర్తించనుందని ఉద్యోగులు చెబుతున్నారు. సరిగ్గా ఓట్ల లెక్కింపునకు ఒక్క రోజు ముందు ఈసీ అనుమతి లభించడంతో ఇప్పటికిప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 3న కౌంటింగ్తో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతుందన్నది తేలనుంది.

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా డీఏ విడుదలకు జీఓ జారీ చేయాల్సి ఉంటుంది. అనంతరం డీడీఓలు వేతనాల్లో డీఏను కలిపి బిల్లులు పెట్టాల్సి ఉంటుంది. ఈ దృష్ట్యా డిసెంబరు వేతనాల్లోనే డీఏ కలిసే అవకాశాలున్నాయి. కొత్త ప్రభుత్వం మూడు పెండింగ్ డీఏలను విడుదల చేసినా ఆశ్చర్యపోనక్కర లేదని ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఒక్క డీఏను విడుదల చేసినా... మూడూ ఇచ్చినా జనవరిలో చెల్లించే డిసెంబరు వేతనాలతో పాటే ఆ మొత్తం అందనుంది.



యదార్థవాది, డోర్నకల్ డిసెంబర్ 2: ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి,సమాధానం అనుగ్రహించుటకు భూమ్మీదికి వచ్చాడని స్త్రీల మైత్రి అధ్యక్షురాలు విజయ పద్మారావు తెలియజేశారు.శుభ స్ట్రీట్ ఏరియాలో గుడ్ షెఫర్డ్ ప్రేయర్ మందిరంలో బుట్టి శ్యాం కుమార్ సరళ నేతృత్వంలో రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథులుగా విచ్చేసిన దైవజనులు ఏసుక్రీస్తు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.అనంతరం వందలాదిమంది నిరుపేదలకు క్రిస్మస్ దుస్తులు కానుకగా అందించారు.కార్యక్రమంలో బిషప్ సింగం టీం,అబ్రహం,రామారావు,చంటి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిధులు కాంట్రాక్టర్లకు



- ధరణిలో భూ రికార్డుల మార్పునకూ యత్నం
- బీఆర్ఎస్పై సీఈవోకు కాంగ్రెస్ ఫిర్యాదు
- కాంట్రాక్టర్లకు ఇవ్వాలని చూస్తున్నారు

యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : రైతు బంధు కోసం సమకూర్చిన నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించడానికి ప్రయత్నిస్తోందని టీ కాంగ్రెస్ ఆరోపించింది. రూ. 6వేల కోట్ల నిధులను తమ అనుయాయులైన కాంట్రాక్టర్లకు అవుట్ ఆఫ్ టర్న్ ప్రాతిపదికన ప్రభుత్వం పంపిణీ చేయాలనుకుంటోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) వికాస్ రాజ్కు కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్ భూములకు సంబంధించి ధరణి పోర్టల్లో రికార్డులను మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఈ భూములను సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల బినామీలకు బదలాయిస్తున్నారని సీఈవో దృష్టికి తెచ్చింది. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న ప్రస్తుత సమయంలో ఈ రెండు అంశాలకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరింది.

శనివారం వికాసరాజ్ను ఆయన చాంబర్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి, ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి, నేతలు మధుయాష్కీగౌడ్, అంజన్కుమార్ యాదవ్, నిరంజన్, హర్కార వేణుగోపాల్ తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే.. హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట, చార్మినార్, బహదూర్పురా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల రోజున మజ్లిస్ పార్టీ రిగ్గింగ్కు, బోగస్ ఓటింగ్కు పాల్పడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించి వివరాలనూ అందజేశారు. వెబ్ కాస్ట్, సీసీటీవీ ఫుటేజ్ను పూర్తిగా పరిశీలించిన తరువాతనే ఓట్ల లెక్కింపు చేయాలని కోరారు. ప్రస్తుతానికి వెబ్ కాస్ట్, సీసీ ఫుటేజ్ను సీజ్ చేసి పెడతామని, లెక్కింపు తర్వాత పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ నేతలకు సీఈవో వికాసరాజ్ తెలిపారు. అనంతరం మీడియాతో ఉత్తమ్ మాట్లాడుతూ.. రైతుబంధు నిధులను కాంట్రాక్టర్లకు మళ్లిస్తున్నట్లు, హైదరాబాద్ చుట్టూ ఉన్న అసైన్డ్ భూములను ధరణి పోర్టల్లో తారుమారు చేస్తున్నట్లుగా తమకు అనుమానం ఉందన్నారు. ఈ మేరకు సీఈవో ఫిర్యాదు చేశామని, ఎన్నికల ఫలితాల వేళ ప్రభుత్వం ఎలాంటి విధాన పరమైన నిర్ణయాలు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు.

### రాజీనామా ఇచ్చేందుకు క్యాబినెట్ మీట్ ఏర్పాటు చేసుండొచ్చు

ఈ నెల 4న సీఎం కేసీఆర్ క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయడంపై ఉత్తమ్ స్పందిస్తూ.. రాజీనామాలు సమర్పించేందుకు ఏర్పాటు చేసుండొచ్చునని పేర్కొన్నారు.

# సెల్ఫ్ గోల్ చేసుకున్న బీజేపీ..

యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : తెలంగాణ రాష్ట్రంలో హోరాహోరీగా జరిగిన ఎన్నికలు చిన్న చిన్న సంఘటనలు మినహాయించి ప్రశాంతంగానే కొనసాగాయి. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై బోలెడు ఆశలు పెట్టుకున్నాయి. మూడోసారి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్, ఎలాగైనా బీఆర్ఎస్ను గద్దె దించాలని కాంగ్రెస్, బీజేపీలు కంకణం కట్టుకొని మరీ ఎన్నికల పోరులో తలపడ్డాయి. ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ప్రస్తుతం స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలలో ఓటరు తీర్పు భద్రపరచబడి ఉంది. అయితే ఎన్నికల పోలింగ్ తర్వాత వచ్చిన ఎగ్జిట్ పోల్స్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశాయి. మొత్తం 20 ఎగ్జిట్ పోల్స్ లో 17 ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యమని తేల్చి చెప్పాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ హంగ్ వస్తాయని చెప్పినప్ప టికీ, మొత్తంగా కాంగ్రెస్ పార్టీ దూకుడును చూపించిందని తేల్చాయి. ఇదే సమయంలో బిజెపి పరిస్థితి పైన కూడా ఆసక్తికర చర్చ జరుగుతుంది. బిజెపి చేసిన స్వయంకృత అపరాధం వల్లే తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బండి సంజయ్ తెలంగాణా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉన్నట్టు తర్వాత పార్టీ లేదని అంటున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ కి పార్టీ పగ్గాలు అప్పగించిన సమయంలో ఓ రేంజ్ లో బిజెపి, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగిందని, కానీ ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ను తొలగించడం వల్ల, ఆ స్థానంలో కిషన్ రెడ్డికి పట్టం కట్టడం వల్ల తెలంగాణలో బిజెపి దెబ్బతిందని చర్చ జరుగుతుంది. బండి సంజయ్ ఎన్నికల సమయంలో కూడా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కొనసాగితే, పార్టీ శ్రేణుల్లో జోష్ ఉండేదని, అలాగే కెసిఆర్ ను టార్గెట్ చేయడంలో బండి సంజయ్ చాలా బాగా సక్సెస్ అయ్యే వారని ప్రజలు చర్చిస్తున్నారు. బండి సంజయ్ ను మార్చి బిజెపి స్వయంకృత అపరాధం చేసిందని, దాని ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి మూడవ స్థానంలో ఉందని చెబుతున్నారు.

### మారిన ద్వారం..

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో 'దిక్కు'ల ప్రయోగం నడుస్తోందట. పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఈ 'దిశా'నిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాకపోకలకు సంబంధించి వాస్తు రీత్యా ప్రధాన ద్వారాలు మార్చడం ద్వారా పార్టీ పరిస్థితిని మెరుగుపరచాలని నాయకత్వం భావిస్తోందని సమాచారం. ఆ వాస్తు ప్రణాళికలో భాగంగానే ప్రధాన కార్యాలయంలో పలు మార్పులు జరిగాయని చెప్తున్నారు. అందుకే ఇటీవలే పార్టీ ప్రధాన కార్యాలయంలో తూర్పు ద్వారం నుంచి రాకపోకలు నిలిపేశారట. కొత్త నమ్మకం ప్రకారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తూర్పు ద్వారాన్ని బీజేపీ మూసేసింది. పోలింగ్ నుంచి ఫలితాల ప్రకటన వరకు తూర్పు ద్వారం మూసేయాలన్న రాష్ట్ర నేతల ఆదేశాల మేరకు సిబ్బంది దాన్ని క్లోజ్ చేశారు. అక్కడ రాకపోకలను ఆపేసి ఉత్తర ద్వారం నుంచే కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది. ఈ వాస్తు ప్రయోగం సానుకూల ఫలితాన్నిస్తుందని పార్టీ అగ్రనేతలు ఆశిస్తున్నారని తెలుస్తోంది.

ఇప్పటికే పోలింగ్ సరళి అనుకూలంగా ఉందని బీజేపీ అగ్రనేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. అన్నీ కలిసొస్తే ప్రభుత్వ ఏర్పాటులో కమల దళం కీలకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. 35 సీట్ల వరకూ కచ్చితంగా బీజేపీ కచ్చితంగా గెలిచే అవకాశాలున్నాయని పలువురు అగ్రనేతలు నమ్మకంగా చెప్తున్నారు. మరి ఆ పార్టీ వాస్తు వ్యూహం ఫలించి, ఉత్తర దిశ కలిసొస్తుందేమో ఎన్నికల ఫలితాల రోజు చూడాలి.

## నీటి విడుదల ఆపండి

(మొదటి పేజీ తరువాయి భాగం)

సర్కారు ఫిర్యాదుతో కేఆర్ఎంబీ బృందం నాగార్జునసాగర్ డ్యామ్ను శనివారం సాయంత్రం సందర్శించింది. ఎస్ఈ అశోక్కుమార్, ఈఈ రఘునాథ్ డ్యామ్పై నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. సాగర్ ఎడమ, కుడి కాలువలను తనిఖీ చేశారు. అనంతరం కుడికాలువ 5వ నంబర్ గేటును మూసివేయించారు. శనివారం రాత్రి వరకు 7వ నంబర్ గేటును కూడా మూసివేయాలని అక్కడి అధికారులకు సూచించారు.

### సంయమనం పాటించండి: కేంద్రం

నాగార్జున సాగర్ డ్యామ్ వివాదంపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సంయమనం పాటించాలని కేంద్ర జల్శక్తిశాఖ ఆదేశించింది. నాగార్జునసాగర్ డ్యామ్ ఏపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా అక్రమించడం, కుడికాలువ గేట్లను తెరచి నీళ్లను మళ్లించడంపై తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేంద్ర జల్శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై 6వ తేదీన మరోసారి సమావేశం నిర్వహించి కూలంకషంగా చర్చిస్తామని వెల్లడించారు. అప్పటివరకు ఇరు రాష్ట్రాలు సంయవనం పాటించాలని కోరారు. నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై 4వ తేదీన సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ చైర్మన్ శివనందన్ను ఆదేశించారు. అప్పటివరకు నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీటి విడుదలను ఆపాలని సూచించారు. కృష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు న్యాయం చేసేందుకు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.

### 6న మరోసారి భేటీ

కేంద్ర జల్శక్తిశాఖ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్కు విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్రెడ్డి, రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. అయితే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సమావేశానికి హాజరుకాలేమని, 5వ తేదీ తరువాత సమావేశం నిర్వహించాలని కేంద్ర జల్శక్తిశాఖకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముందస్తుగానే లేఖ రాశారు. దీంతో 6వ తేదీన సమావేశం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు సమాచారం అందించింది. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై సమావేశంలో చర్చిస్తామని వెల్లడించింది.

### నాగార్జునసాగర్కు సీఆర్పీఎఫ్ బలగాలు

నాగార్జునసాగర్ డ్యామ్పై ఆంధ్రా అధికారుల రగడ కొనసాగుతూనే ఉన్నది. నవంబర్ 30వ తేదీ రాత్రి ఏపీ అధికారులు, పోలీస్ బలగాలు దౌర్జన్యంగా కుడి కాల్వకు నీటి విడుదల చేయడంతో మొదలైన ఉద్రిక్త పరిస్థితులు శనివారం కూడా కొనసాగాయి. సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నించిన కేఆర్ఎంబీ సభ్యులు డ్యామ్ను సందర్శించి కుడి కాల్వకు నీటి విడుదలను నిలుపుదల చేయాలని ఆదేశించినా అక్కడి అధికారులు బేఖాతరు చేశారు. డ్యామ్పైన అడ్డంగా కంచెను ఏర్పాటు చేసి తెలంగాణ అధికారులను, కాపలా ఉండే ఎస్పీఎఫ్ బలగాలను అడ్డుకున్నందుకు గాను కేంద్రం జోక్యం చేసుకొని సీఆర్పీఎఫ్ బలగాలను పంపించింది. అయితే.. శనివారం డ్యామ్ వద్దకు వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలను ఆంధ్రా ప్రాంతం నుంచి డ్యామ్పైకి వచ్చేందుకు ఆ రాష్ట్ర అధికారులు అనుమతించలేదు. పైగా తెలంగాణ రాష్ట్ర అధికారులు, పోలీసులపైన ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న పోలీస్స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఆంధ్రా వైపు ఉన్న తెలంగాణ ప్రత్యేక రక్షకదళం గార్డు రూమ్పైన ఏర్పాటు చేసిన తెలంగాణ బోర్డును ఆంధ్రా రక్షక దళంగా రాసుకున్నారు.

పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం రెండు బెటాలియన్ల (160 మంది) సీఆర్పీఎఫ్ జవాన్లను శుక్రవారం పంపించింది. ఒక బెటాలియం ఆంధ్రా వైపు ఉన్న డ్యామ్ వద్దకు చేరుకున్నారు. వారిని ఆంధ్రా అధికారులు డ్యామ్పైకి పంపించకుండా నివారించారు. తమకు ఎటువంటి ఆదేశాలు లేవని చెప్పడంతో చేసిదేమీ లేక వారు డ్యామ్కు అవతల పడిగాపులు కాస్తున్నారు. శనివారం తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్దకు మరో సీఆర్పీఎఫ్ బెటాలియం చేరుకోగా వారిని అనుమతించి డ్యామ్పై పరిస్థితులను తెలంగాణ అధికారులు, పోలీసులు వివరించారు. తెలంగాణ పోలీస్ బలగాలను వెనుకకు పంపించారు. కాగా, కేఆర్ఎంబీ అధికారులు ఆదేశించినప్పటికీ ఏపీ అధికారులు నీటి విడుదలను ఆపలేదు. తమ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేవరకు నీటి విడుదల ఆపటం కుదరదని తేల్చి చెప్పడంతో చేసేదేమీ లేక కేఆర్ఎంబీ సభ్యులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా కేంద్ర జల వనరులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎస్ రావు మాట్లాడుతూ.. వివాదాన్ని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.



యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి -2, డిసెంబర్ : రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అన్నపురెడ్డిపల్లిలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో కొత్తగూడెం లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు శనివారం ప్రత్యేక పూజలు. ఆయనను ఆలయ మర్యాదలతో పండితులు, ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు స్వాగతం పలికారు. శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులైయ్యారు. కొత్తగూడెంలో జలగం విజయం సాధించాలని ఆయన అభిమానులు కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, జలగం అభిమానులు దోసపాటి రాంబాబు, చర్ల పుల్లయ్య, చల్ల రమేష్ పెద్దకొండ్ల పుల్లారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు 23 వేల మందితో భద్రత

(మొదటి పేజీ తరువాయి భాగం)

కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామని, సుమారు 23వేల మంది సిబ్బందితో పహారా నిర్వహిస్తున్నామని డీజీపీ అంజనీకుమార్ శనివారం తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిధిలో, రహదారులపై పటాకులు కాల్చేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించాలని అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అనుమతి ఉన్నవారు తప్ప ఇతరులు ఆ పరిసరాల్లోకి రావొద్దని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజున మద్యం అమ్మకాలను ఎన్నికల సంఘం నిలిపివేసింది. ఈ నిషేధం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.

### అప్రమత్తంగా పోలీసులు

ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీజీపీ అంజనీకుమార్ టెలికాన్ఫరెన్స్ ద్వారా కోరారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ ఎప్పటికప్పుడు స్పెషల్ బ్రాంచ్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లోకి పౌరులెవరూ రాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందన్నారు. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే పికెట్‌ను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులకు, వారి ఆస్తులకు సైతం భద్రత కల్పించాలని తెలిపారు. రాళ్లు రువ్వడం, ఆస్తులు ధ్వంసం చేయడం వంటి ఘటనలపై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల్లోని పోలీసు ఉన్నతాధికారులు ఇరు పక్షాల రాజకీయ నాయకులతో మాట్లాడుతూ, సమన్వయం చేసుకోవాలని చెప్పారు. కోడ్ ఎత్తివేసే వరకూ, ముఖ్యంగా ఆది, సోమవారాలు ఎన్నికల సంఘం నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

### కౌంటింగ్ కేంద్రాల వద్ద అగ్నిమాపక సేవలు

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పాటు అగ్నిమాపకశాఖ సిబ్బంది సైతం విధులు నిర్వర్తించనున్నది. కౌంటింగ్ కేంద్రాల్లో ఫైర్ టెండర్లు, మిస్ట్ బుల్లెట్లు, మంటలు ఆర్పివేసే సిబ్బందిని మోహరించినట్టు ఆ శాఖ ఏడీజీ వై నాగిరెడ్డి తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్టు తెలిపారు. సుమారు 300 మంది సిబ్బందితో, ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

# అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి భాగం)

అందుబాటులోకి రానుంది. పది రోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి 16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2024 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00 గంటల మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానాలు పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులే కాదు, ప్రధాని మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి 2024లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించనుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికల్లా పనులు పూర్తయితాయని రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

చెందిన వారు కావడంతో ఆయా పార్టీల మండల కార్యకర్తలు, నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచి జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య బరిలో ఉన్నారు. హరిప్రియ స్వగ్రామం కూడా టేకులపల్లి మండలంలోని దాస్ తాండా కాగా ఇదే మండలంలోని కోయగూడెం కనకయ్య స్వగ్రామం కావడంతో నియోజకవర్గంలో ఈ మండలానికి ప్రత్యేకత ఏర్పడింది. ఈ ఎన్నికల్లో వీరి గెలుపోటముల ప్రభావం రెండు ప్రధాన పార్టీల మండల క్యాడర్ పై పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా వీస్తున్నట్లు సర్వేలు రావడంతో తమ నాయకుడు కనకయ్య కూడా విజయం సాధిస్తారని ఉత్సాహంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. గడచిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన హరిప్రియ ఈ దఫా కూడా గెలుస్తారనే నమ్మకంలో బిఆర్ఎస్ క్యాడర్ ఫలితాల కోసం ఉత్కంఠంగా ఎదురుచూస్తుంది. మండలానికి చెందిన కనకయ్య 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో హరిప్రియ టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఎమ్మెల్యేగా గెలిచిన కనకయ్య కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన కనకయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన హరిప్రియ చేతిలో ఓడిపోయారు. హరిప్రియ కూడా కొన్ని నెలలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో ఇద్దరు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగారు. మాజీ ఎంపీ కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడుగా ఉన్న కనకయ్య ఎన్నికలకు కొన్ని నెలల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ టికెట్ పొందిన ఆయన మళ్లీ హరిప్రియ పైన పోటీ పడటం విశేషం. పదేళ్ల కాలం నుంచి వీరిద్దరి మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. అంతిమంగా ఈ నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాలు పదేళ్ల నుంచి గమనించినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థికే విజయ అవకాశాలు ఎక్కువ ఉండటం గమనార్హం. ఈ సెంటిమెంట్ తోనే మళ్లీ కనకయ్య కాంగ్రెస్ నుంచి గెలుస్తారని ఆశాభావం ఆ పార్టీ నాయకులు కనిపిస్తుంది. కాంగ్రెస్ క్యాడర్ కాంగ్రెస్ క్యాడర్ కొంతమేరకు హరిప్రియకు దూరమయ్యారని తెలుస్తుంది. కాగా హరిప్రియ ఈ ఎన్నికల్లో సర్వశక్తులు వడ్డీ పనిచేశారు. వందలాది కోట్ల నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఉన్నారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే ధీమాతో ఆమె ఉన్నారు.





కానీ రాష్ట్ర ఫలితాలను బట్టి ఈ నియోజకవర్గ ఫలితాలు కూడా ఉంటాయని అంచనాలు కనిపిస్తున్నాయి. బిజెపి, బీఎస్పీ, న్యూ డెమోక్రసీ, పార్టీల పార్టీల అభ్యర్థులు కూడా పోటీ లో ఉన్నప్పటికీ ఆ పార్టీల ప్రభావం అంతగా కనిపించలేదు. ప్రధానంగా కాంగ్రెస్ డిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుందని అంచనాలు కనిపిస్తున్నాయి. ఈనెల 3న ఆదివారం నిర్వహిస్తున్న కౌంటింగ్ ఫలితాలు మధ్యాహ్నం కల్లా రానున్నాయి. తమ నాయకుడు కోరం కనకయ్య గెలుపు ఖాయం అనే ధీమాలో కాంగ్రెస్ క్యాడర్ విజయోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. హరిప్రియ శిబిరంలో మాత్రం స్తబ్దత నెలకొందని తెలుస్తుంది.

# ముగ్గురు పిల్లల నిబంధన పల్లెకు, పట్టణానికి వేర్వేరు ఎలా?

### స్థానిక, మున్సిపల్ ఎన్నికల రూల్స్‌పై పిటిషన్ సోమవారం విచారణ చేపట్టనున్న హైకోర్టు



యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : ముగ్గురు లేదా అంతకంటే ఎకువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న నిబంధనలు గ్రామీణ ప్రాంతాలకు ఒక రకంగా, పట్టణ ప్రాంతాలకు మరో రకంగా ఉండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని 213వ సెక్షన్‌ను సవాలు చేస్తూ న్యాయవాది రాపోలు భాసర్ ఈ పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలు వేర్వేరుగా ఉండటం సమానత్వానికి వ్యతిరేకమని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ముగ్గురు లేదా అంతకంటే ఎకువ మంది పిల్లలున్నవారు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ తదితర ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న పంచాయతీరాజ్ చట్ట నిబంధనలు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించడం లేదని.. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్, కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్ పదవులకు పోటీ చేసేవారికి పిల్లల సంఖ్యతో సంబంధం లేదని తెలంగాణ మున్సిపాలిటీ చట్టం స్పష్టం చేస్తున్నదని వివరించారు.

ఈ వ్యత్యాసం సహజ న్యాయ సూత్రాలతోపాటు రాజ్యాంగంలోని 13, 14, 19 అధికరణలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టంలోని 213వ సెక్షన్‌ను రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ సోమవారం విచారణ చేపట్టనున్నది.

# అప్పుడే సీఎం పంచాయితీ షురూ...

యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. బీఆర్ఎస్‌కు ఓ ప్లాన్ ఉంది. బీఆర్ఎస్ వెనుక కావాలనుకుంటే.. బీజేపీ, మజ్లిస్ ఉంటాయి. మరి కాంగ్రెస్ కు ప్లాన్ బీ ఉందా ? సింపుల్ మెజార్టీ వస్తే కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థులు సైలెంట్ గా ఉంటారా ?. కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఏర్పడింది. కానీ 61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థులం మేమే అనే ప్రకటనలు కనీసం అరడజన్ మంది నేతల నుంచి వచ్చాయి. రేవంత్ రెడ్డి సీఎం రేసులో ఫ్రంట్ రన్నర్ గా ఉంటారు. ఆ తర్వాత దళిత కోటాలో మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. ఆయన పాదయాత్ర కూడా చేశారు. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సోనియా గాంధీ తననే సీఎంను చేస్తారని కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరన్నారు. మరికొంత మంది నేతలు కూడా ఉన్నారు. ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవి కోసం తాను చేయాల్సినదంతా చేస్తారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని ఆయనకు తెలుసు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమకు ప్లాన్ బీ ఉందని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఈ నమ్మకం వెనుక ఉన్న కారణం గెలిచే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి తమ వద్దకు వస్తారన్న నమ్మకమే కావొచ్చని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అన్ని ఎగ్జిట్ పోల్స్ లో కనీసం 40 నుంచి యాభై సీట్లు ఇచ్చారు. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు మహా అయితే ఓ పది, పదిహేను స్థానాల లోటు ఏర్పడవచ్చు. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అంటే బయట నుంచి కొంత మంది మద్దతు పొందితే ప్లాన్ బీ అమలు చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీని అధికారం చేపట్టనివ్వకూడదన్నది బీజేపీ లక్ష్యం. అందు కోసం బీఆర్ఎస్ పార్టీతో కలవడానికి లేదా ఆ పార్టీకి ఏ రకంగా అయినా సహకరించడానికి సిద్ధంగా ఉంటుంది. బీజేపీకి కొన్ని ఎగ్జిట్ పోల్స్ పది వరకూ ఇచ్చాయి. కొన్ని నాలుగైదు సీట్లు ఇచ్చాయి. మజ్లిస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే.. ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది. బీజేపీ ప్లాన్ కూడా అదే అని ఇప్పటికే ఓ క్లారిటీ ఉంది. మజ్లిస్, బీజేపీతో కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని సందర్భంలో బీఆర్ఎస్ ముందున్న ఒకే ఒక్క దారి కాంగ్రెస్ పార్టీని చీల్చడం. ఇప్పటికే రెండు సార్లు సీఎం కేసీఆర్ .. కాంగ్రెస్ ఎల్పీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ బలం పరిమితంగా ఉంది కాబట్టి అది సాధ్యమయింది. ఇప్పుడు సాధ్యమవుతుందా అంటే.. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి వ్యతిరేకుల్ని చేరదీయడం ద్వారా సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ బలోపేతం కావడంలో కీలక నేత. ఇప్పుడు మెజార్టీ వస్తే హైకమాండ్ కూడా .. ఆయనకే సీఎం పదవి ఇస్తుంది.

పార్లమెంట్ ఎన్నికల్లో విజయం వారికి కీలకం. అయితే రేవంత్ రెడ్డి కింద మేము పని చేయడం ఏమిటి అన్న భావనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఉంటారు. ముఖ్యంగా కోమటిరెడ్డి అదే భావనను చాలా సార్లు వ్యక్తం చేశారు. తానే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నని.. తనను కాదని ఎవరికీ సీఎం పదవి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. అలా కాదంటే.. తనతో ఉన్న ఆరేడుగురు ఎమ్మెల్యేతో ఆయన తన దారి తాను చూసుకోవచ్చు. ఇతర సీనియర్ల పరిస్థితి కూడా అదే కావొచ్చు. అందకే తెలంగాణ ఫలితాల్లో సాధారణ మెజార్టీ వచ్చినా అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. తెలంగాణ ప్రజలు ఇప్పటి వరకూ అస్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఈ సారి కూడా అలాగే తీర్పు ఇచ్చినా కాంగ్రెస్ లో గెలిచే వారిపైనే సందేహాలు ఉన్నాయి. దీనికి గత చరిత్రే కారణం.

: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్ ఐ.ఎస్ డి. షాహినా వెల్లడించారు. ఎన్నికల నియమావళి అందరూ పాటించాలని ఆమె కోరారు.



శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎలక్షన్లలో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రజలు కౌంటింగ్ తర్వాత కూడా ఎప్పటిలాగానే కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎటువంటి గొడవలు పడవద్దని చెప్పారు. నియమావళి మేరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం చేయబడ్డాయన్నారు. హింసాత్మక చర్యలకు ఎవరు పాల్పడ్డా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కౌంటింగ్ అయిపోయిన తర్వాత గెలుపొందిన పార్టీకి చెందినవారు ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు చేయకూడదన్నారు. ఇతర రాజకీయ పార్టీ వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని, నలుగురు కన్నా ఎక్కువ వ్యక్తులు గుమి కూడి ఉండరాదన్నారు.

# ఖాళీగా దర్శనమిచ్చిన పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లు

### ఇబ్రహీంపట్నంలో పలు పార్టీల కార్యకర్తల నిరసన




యదార్థవాది, ఇబ్రహీంపట్నం, 2 డిసెంబర్ : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లు కొన్ని ఖాళీగా కనిపించడం కలకలం రేపింది. నవంబరు 29 వరకు వివిధ నియోజకవర్గాలకు చెందిన ఉద్యోగులు ఇక్కడ శిక్షణ తీసుకున్న అనంతరం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. అధికారులు వాటిని ఆయా నియోజకవర్గాలకు చేరవేసి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బ్యాలెట్ పేపర్లను సీజ్ చేసి ఓ గదిలో భద్రపరిచారు. శనివారం రాత్రి అధికారులు స్ట్రాంగ్ రూంను తెరిచారు. అదే సమయంలో మరో గదిలో ఇబ్రహీంపట్నం పేరుతో ఉన్న కొన్ని పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లు ఖాళీగా కనిపించడటంతో కాంగ్రెస్, వివిధ పార్టీల కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. పార్టీల ఏజెంట్లు లేకుండానే పోస్టల్ బ్యాలెట్ బాక్సులు ఎలా తెరుస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కనుసన్నల్లో గోల్‌మాల్ జరిగిందని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. దీంతో కలెక్టర్ భారతీ హొలీకేరి, ఎన్నికల అబ్జర్వర్ నినామా వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఆదివారం ఉదయం పోస్టల్ బ్యాలెట్ బాక్సులకు సంబంధించి అన్ని వివరాలు వెల్లడించిన తర్వాతనే ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సోదరుడు రామ్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# 69 స్థానాలు ఖాయం

(మొదటి పేజీ తరువాయి భాగం)

మనకే అనుకూలంగా ఉంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నివేదికలన్నీ మనకు అనుకూలంగానే ఉన్నాయి" అని భరోసా ఇచ్చారు. అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అసెంబ్లీ స్థానాల ఇన్‌చార్జులంతా కౌంటింగ్ కేంద్రాల్లోనే ఉండాలని నిర్దేశించారు. కౌంటింగ్ పూర్తయ్యేదాకా అక్కడే ఉండి, నిరంతరం పరిశీలన జరపాలన్నారు. ఫలితాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వార్‌రూమ్‌కు చేరవేయాలని సూచించారు. ఇన్‌చార్జులంతా తనతో టచ్‌లో ఉండాలన్నారు. ఫలితాల ప్రకటన తర్వాత విజేతలంతా హైదరాబాద్‌కు రావాల్సి ఉంటుందని, ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాల నేతలతోనూ సీఎం కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు.

### హ్యాట్రిక్ లోడింగ్ 3.0: కేటీఆర్

ముచ్చటగా మూడోసారి కూడా అధికారం తమదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కొద్దిగంటల్లో ఫలితాలు వెలువడతాయనగా ఆయన ఎక్స్‌లో ఆసక్తికరమైన పోస్టు పెట్టారు. 'హ్యాట్రిక్ లోడింగ్ 3.0' అని పోస్ట్ చేస్తూ.. తాను ఓ తుపాకీని గురిచూస్తున్న ఫొటోను షేర్ చేశారు. సంబురాలకు సిద్ధం కావాలని కోరారు. కాగా.. జిల్లాలకు చెందిన పలువురు నేతలతో కూడా కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల వారీగా ఎక్కడెన్ని సీట్లు వస్తాయి? ఎక్కడెక్కడ గట్టిపోటీ ఉంటుందన్న వివరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

### ప్రగతి భవన్‌కు రంగులు..

ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌కు రంగులు వేస్తున్నారు. ఆ ఫొటోలు శనివారం బయటకు వచ్చాయి. అవి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఫలితాలకు ఒకరోజు ముందు ఆ ఫోటోలు బయటకు రావడంపై రకరకాలు కామెంట్స్ వినిపించాయి. నిజానికి ప్రగతి భవన్‌కు రంగులు వేసే ప్రక్రియ రెండు నెలల క్రితమే మొదలైనట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. భవన యాజమాన్య నిర్వహణలో భాగంగా నాలుగైదేళ్లకు ఓసారి రంగులు వేస్తారు.

తేలుతుంది. కానీ మెజారిటీ సర్వే సంస్థలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రకటించాయి. సహజంగా కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఉత్సాహం ఉరకలెత్తుతోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా సంబరాలు జరుపుకోవాలని శ్రేణులకు సూచించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని చెబుతున్నారు. సరే ఎగ్జిట్ పోల్స్ వారి పార్టీకి అనుకూలంగా ఉన్నాయి కాబట్టి ఆయన అలా మాట్లాడుతున్నారు అనుకోవచ్చు. కానీ ఈ సమయంలో ఎగ్జిట్ పోల్స్ సంస్థలు కొన్ని కీలక విషయాలు వెల్లడించాయి. ఇందులో కొందరు మంత్రులు ఓడిపోయే అవకాశం ఉందని కుండబద్దలు కొట్టాయి.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి తన సమీప భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్ నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు.

ఈ స్థానంలో అనూహ్యమైన ఫలితం రావచ్చని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 2018 లో ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేశారు. అప్పుడు ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత ఆమె భారత రాష్ట్ర సమితిలోకి వెళ్లిపోయారు.ఇక ఉమ్మడి పాలమూరు జిల్లాలో మహబూబ్ నగర్ స్థానం నుంచి శ్రీనివాస్ గౌడ్ పోటీ చేస్తున్నారు. గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఆయన గెలుపొందారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి నుంచి ఈయన గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. ఈ స్థానంలో కూడా అనూహ్యమైన ఫలితం రావచ్చని పలు సంస్థలు చెబుతున్నాయి. శ్రీనివాస్ గౌడ్ సోదరుడు ఈ జిల్లాలో పలు వివాదాల్లో తల దూర్చారని తెలుస్తోంది. అదే మంత్రికి ప్రతి బంధకంగా మారిందని అక్కడి ప్రజలు అంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దయాకర్ రావు పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఈయన స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారని.. అద్భుతం జరిగితే తప్ప ఆయన గెలిచే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పలు పోల్ సంస్థలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. అయితే తన రాజకీయ ఆరంగేట్రం నుంచి ఇప్పటివరకు ఓటమి అనేది లేని ఎమ్మెల్యేగా దయాకర్ రావుకు పేరు ఉంది. పైగా అంతటి తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఆయన టిడిపి ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయం సాధించారు.. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన భారత రాష్ట్ర సమితిలోకి వెళ్లారు..ఇక నిర్మల్ స్థానం నుంచి పోటీ చేస్తున్న దేవాదాయ శాఖ మంత్రి, భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఆల్లోల ఇంద్రకరణ్ రెడ్డి స్థానిక బిజెపి అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఇక్కడ కూడా అనుహ్యమైన ఫలితం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి నుంచి పోటీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడా తన సమీప ప్రత్యర్థి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ కూడా అనూహ్యమైన ఫలితం వచ్చేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ కూడా తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ కూడా అనూహ్యమైన ఫలితం వచ్చేందుకు ఆస్కారం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఖమ్మం నియోజకవర్గాన్ని చెందిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నట్టు సమాచారం. ఇక్కడ కూడా అనూహ్యమైన ఫలితం వస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ సంస్థలు కూడా ఇదే విషయాన్ని ప్రకటించాయి. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా తమ ప్రత్యర్థుల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నట్టు సమాచారం. ఈ స్థానాల్లో కూడా అనూహ్యమైన ఫలితాలు వచ్చేందుకు ఆస్కారం ఉందని తెలుస్తోంది. అయితే ఎగ్జిట్ పోల్స్ విడుదలయిన నేపథ్యంలో మంత్రులంతా తమ అనుచరులతో సమావేశం అయ్యారు. పోలింగ్ కు సంబంధించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

## 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది.నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లాస్ (ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్టనున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాతాల్కిలిక పన్నుల సేకరణ బిల్లు-2023, కేంద్ర వస్తువులు-సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది.ప్రస్తుతం పెండింగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్‌ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఎన్నికల సంఘం గుర్తించి ఆ మేరకు భద్రతా ఏర్పాట్లు చేసింది. దీంతో జిల్లా పోలీసులు అదనపు వెలగాలు చాలా అప్రమత్తంగా విధులు నిర్వహించారు ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలకు అనుకొని ఉన్న ఏజెన్సీ మండలాల్లో పోలింగ్ సందర్భంగా చాలా ఉత్కంఠ నెలకొని ఉండే. ఎలాంటి దవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులతో పాటు జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సైతం చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరగటం గమనార్హం. కాగా ఎన్నికల చివరి అంకమైన ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కూడా పోలీస్ బలగాలను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అప్రమత్తం చేశారు. ఈనెల 3 న ఆదివారం కౌంటింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వినీత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆదివారం నాడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు నిర్వహించేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట



భద్రత ఉంటుందని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచలోని అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపుకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువులైన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు ఉత్కంఠకు తెర...ఓట్ల లెక్కింపుకు సిద్ధం





### సిబ్బందిని ర్యాన్డమైజేజన్ ద్వారా కేటాయించాం : కలెక్టర్ ప్రియాంక

**యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ - 2, డిసెంబర్ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియకు ఆదివారం నాడు ముగింపు కానుంది. నవంబర్ 30వ తేదీ జరిగిన విషయం తెలిసిందే. ఓట్ల లెక్కింపులు మూడు రోజులు వ్యవధి రావడంతో ప్రధాన పార్టీల పై ప్రీపోల్ ఎగ్జిట్ పోల్ అంటూ అనేక లెక్కలు చెప్పారు. అత్యధిక సర్వే సంస్థలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పటం గమనార్హం. ప్రధాన పార్టీల నాయకులతోపాటు పోటీచేసిన అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఆదివారం నాడు జరిగే ఓట్ల లెక్కింపు తో ఈ ఉత్కంఠకు తెరపడనుంది. దీంతో ఎన్నికల అంతిమ అంకం ముగిసిపోతుంది. పోటీ చేసిన పార్టీల అభ్యర్థుల భవితవ్యం తో పాటు రాష్ట్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కూడా హొటల్ లెక్కింపుతో తేలిపోనుంది. కాగా ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక వెల్లడించారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియకు విధులు కేటాయించిన సిబ్బందిని ర్యాన్డమైజేజన్ ద్వారా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో లెక్కింపు పరిశీలకులు గణేష్, వినేశ్ కుమార్, రిటర్నింగ్ అధికారుల సమక్షంలో లెక్కింపు సిబ్బంది 2వ విడత ర్యాన్డమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగనున్న లెక్కింపు ప్రక్రియ పర్యవేక్షణకు ఐదుగురు పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. కొత్తగూడెం కు కమల్ కిషోర్, ఇల్లందుకు హరి కిషోర్, అశ్వారావుపేటకు వినేశ్ కుమార్, భద్రాచలంకు గణేష్, పినపాకకు కంటి శేఖర్ సింగ్ పరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఆదివారం ఉదయం పూర్తి చేస్తామన్నారు. ఓట్లు లెక్కింపుకు 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పినపాక 18 రౌండ్లు, ఇల్లందు 18 రౌండ్లు, కొత్తగూడెం 19, అశ్వారావుపేట 14, భద్రాచలంకు 13 రౌండ్లులో లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు వివరించారు. ఓట్లు లెక్కింపుకు సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు కూడా చెప్పారు. రౌండ్లు తదుపరి ఎన్నికల సంగం పోర్టల్ లో టేబుల్ వారిగా అప్లోడ్ చేయాలని, అప్ లోడ్ చేయుటంలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రతి రౌండ్ షీట్ లో రిటర్నింగ్ అధికారి, పరిశీలకుల చే ధ్రువీకరణ చేయాలని సూచించారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేసారు. మొబైల్ ఫోన్స్ డిపాజిట్ చేసేందుకు హాలు బయట కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సిబ్బంది ఉదయం 6 గంటలకె లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్ పర్యవేక్షణకు సెక్టార్ అధికారులను నియమించాలని చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ విక్రయాలు

### హైదరాబాద్‌లో ముఠా అరెస్టు

**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** సూరారంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. సూరారం పోలీసులతో పాటు సంయుక్త ఆపరేషన్ చేసి ముఠా సభ్యులను పట్టుకున్నట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ గుమ్మి చక్రవర్తి తెలిపారు.. ఈ దాడిలో డ్రగ్స్ తయారు చేస్తున్న ముగ్గురు నిందితులు, వారి నుంచి 60 గ్రాముల క్రిస్టల్ మెథాంఫెటమైన్, 700 ఎంఎల్ లిక్విడ్ మెథాంఫెటమైన్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందన్నారు.. ఎస్పీ మాట్లాడుతూ.. "డ్రగ్స్ తయారు చేస్తున్నవారిలో ప్రధాన నిందితుడు కె.శ్రీనివాస్‌గా గుర్తించాం. అతను ప్రైవేటు ఉద్యోగం చేస్తూ నగరంలోని గాజుల రామారంలో నివాసం ఉంటున్నాడు. నిందితుడు శ్రీనివాస్‌కు డ్రగ్స్ తయారీపై అవగాహన ఉంది. 2013లో ఓ పరిశ్రమలో డ్రగ్స్ తయారు చేయగా.. నార్కోటిక్స్ బ్యూరో అధికారులు జైలుకు పంపారు. జైలు నుంచి బయటికి వచ్చాక నరసింహ రాజు, మణికంఠతో కలిసి సూరారంలో ఒక ఇంట్లో డ్రగ్స్ తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ ముగ్గురూ కలిసి గత రెండేళ్లుగా డ్రగ్స్ తయారు చేసి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. లిక్విడ్ మెథాంఫెటమైన్ తీసుకొని ప్రాసెస్ చేసి డ్రై చేస్తే క్రిస్టల్ మెథాంఫెటమైన్ డ్రగ్ తయారవుతుంది. అలా తయారు చేసిన మాదకద్రవ్యాలను వివిధ ప్రాంతాల్లో విక్రయించారు. సోషల్ మీడియా ద్వారా విక్రయాలు కొనసాగించారు" అని ఎస్పీ వివరించారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు నిందితులపై పీడీయాక్ట్ నమోదుకు ప్రతిపాదన చేసినట్లు ఎస్పీ వెల్లడించారు..

## రంగారెడ్డి అకాల మరణం బాధాకరం

### రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**యదార్థవాది, సూర్యాపేట, 2 డిసెంబర్ :** రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సభ్యులు యాస రంగారెడ్డి అకాల మరణం బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం కాసరబాద్ కు చెందిన యాస రంగారెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ లో రంగారెడ్డి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవలే రంగారెడ్డి కుమారుడు కూడా మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో వుండగానే రంగారెడ్డి కూడా మరణించడం అత్యంత బాధాకరమన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ గౌరవ సలహాదారులు దేవత్ కిషన్



నాయక్, జిల్లా కోశాధికారి పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ ,అఖిల్ అహ్మద్, కమలాకర్ తదితరులున్నారు.

ప్రదానం చేయడంతో అధ్యాపక వర్గాల్లో అభినందనలు వ్యక్తమవుతు న్నాయి. పాల్వంచ మండలం ఉప్పసాక గ్రామానికి చెందిన భౌతికశాస్త్ర సహాయ అధ్యాపకురాలు అనిత ఉస్మానియా విశ్వవిద్యాలయం



నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. భౌతిక శాస్త్ర విభాగంలో ఓయూ సీనియర్ ప్రొఫెసర్ డి. కరుణ సాగర్ పర్యవేక్షణలో ఈమె ఆ పట్టా సాధించారు. "స్టడీస్ ఆన్ లైట్ ఇంటెన్సిటీ డిస్ట్రిబ్యూషన్ ఎట్ ది ఫోకస్ అండ్ అవుటాఫ్ ఫోకస్ ప్లేన్స్ ఆఫ్ ఆప్టికల్ సిస్టమ్స్ విత్ కాంప్లెక్స్ పీపుల్ ఫంక్షన్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేసారు. ఈమె ప్రస్తుతం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర సహాయ అధ్యాపకురా లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తన తల్లి తండ్రులు అమృత, లాజర్ లతోపాటు భర్త రాములు ఎంతో కష్టపడి చదివించారని చెప్పారు. ఫలితాంగానే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని అన్నారు. ఈ ఉన్నతమైన డిగ్రీ సాదించడంలో తన పిల్లలు రశ్మిత, శ్రీ వర్ష ల సహకారం కూడా మరవలేనిదన్నారు. మారుమూర ప్రాంతంలో జన్మించి అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ పి అనితను అయ్యానని ఆనందం వ్యక్తం చేసారు. అనిత కు డాక్టరేట్ లభించడం పట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అభినందించారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగ్

**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఎగ్జిట్ పోల్స్‌లో కూడా స్పష్టత రాకపోవడంతో ఈ ఫీవర్ ఏపీ, కర్ణాటకకు సైతం తాకింది. దీంతో బెట్టింగ్ జోరందుకున్నది. నియోజకవర్గాలు, అభ్యర్థుల వారీగా భారీగా పందేలు కాస్తున్నట్టు తెలుస్తున్నది. చాలామంది బీఆర్ఎస్ గెలుపు, కేసీఆర్ వ్యూహరచనపై నమ్మకం పెట్టుకున్నట్టు సమాచారం. ఒక్కో బెట్టింగ్ రూ.10 లక్షలు మొదలుకొని కోటికి పైగా నడుస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.ముఖ్యంగా ఏపీకి చెందిన కొందరు పందెం రాయుళ్లు భారీస్థాయిలో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. అటు ఏపీతో పాటు ఇటు తెలంగాణలో సైతం బెట్టింగ్ ఊపందుకున్నది. నియోజకవర్గ అభ్యర్థిపై బెట్టింగ్‌తో పాటు కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బెట్టింగ్‌లకు దిగుతున్నారు. ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే అంశంపై జోరుగా బెట్టింగ్‌లు నడుస్తున్నట్టు సమాచారం. పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

## ఛత్తీస్గఢ్ లో పంజా విసిరిన నక్సలైట్లు

**దంతేవాడ, 2 డిసెంబర్ :** ఛత్తీస్గఢ్ లోని దంతేవాడలో శనివారం ఉదయం మావోయిస్టులు ఐఈడీ బాంబును పోలీసులే లక్ష్యంగా పేల్చారు. ఘటనలో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్లకు, మరోక వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం శనివారం నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్జీఏ వారోత్సవాలు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టులు కరపత్రాలను విడుదల చేశారు. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్జీఏ వారోత్సవాలకు సంబంధిచిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగించే సమయంలో జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి.

## మేజిక్కా.. హ్యాట్రిక్కా!?

(మొదటి పేజీ తరువాయి భాగం)

చేస్తారు. పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్నచోట రౌండ్లు, టేబుళ్లను పెంచి మరీ ఏర్పాట్లు చేశారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీ నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల లెక్కింపు ప్రక్రియ కోసం 28 టేబుళ్లను ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ స్థానంలో 26బీ కరీంనగర్, ఇబ్రహీంపట్నం, యాకుత్‌పుర స్థానాల్లో 25, వేములవాడలో 24 రౌండ్లలో ఫలితాలను వెల్లడించేలా ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి స్థానాల్లో 20 టేబుళ్లలో లెక్కింపు జరపనున్నారు.

హుజూరాబాద్, తుంగతుర్తి, పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపును 18 టేబుళ్లలోబీ సంగారెడ్డి, కరీంనగర్, కోదాడల్లో 16 టేబుళ్లలో లెక్కించనున్నారు. అతి తక్కువగా భద్రాచలంలో 13 రౌండ్లు, అశ్వారావుపేటలో 14, చార్మినార్‌లో 15 రౌండ్లలోనే ఫలితాలు తేలనున్నాయి. దాంతో, రాష్ట్రంలో మొట్టమొదటి ఫలితం భద్రాచలం నియోజకవర్గం నుంచి వెల్లడి కానుంది. తర్వాత, అదే జిల్లాలోని అశ్వారావుపేట, హైదరాబాద్ జిల్లాలోని చార్మినార్ నియోజకవర్గ ఫలితాలు రానున్నాయి. కౌంటింగ్‌ను మూడంచెల భద్రత, సీసీ కెమెరాలతో అధికారులు పర్యవేక్షించనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. అయితే, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉన్నచోట వాటితోపాటు ఈవీఎం ఓట్లను కలిపి సమాంతరంగా లెక్కించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫలితాల వెల్లడికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగించనుంది. రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించిన వెంటనే ఫలితాలను వెల్లడించేలా ఏర్పాట్లు చేసింది. కౌంటింగ్ ప్రారంభమైన మూడు, నాలుగు గంటల్లోనే ఫలితాలపై ఒక స్పష్టత రానుంది. ఉదయం 11.30 గంటలకల్లా ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న దానిపై ఒక అంచనా వస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..



డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ సర్కారు రావడం ఖాయమని, అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ రెండు మూడు రోజుల్లో అడ్డగోలు వ్యవ హారాలు చేయొద్దన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న బట్టి.. ఆర్థిక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు చేయొద్దని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర అధికార పార్టీ కుట్రలు చేసే ప్రమాదం ఉందన్న భట్టి.. ఓటమి భయంతో బీఆర్ఎస్ నేతలు ఏదైనా చేస్తారన్నారు.

## ఇందారంలో ఎస్ఐబి తనిఖీలు

**యదార్థవాది, మంచిర్యాల, 2 డిసెంబర్ :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో మావో సానుభూతి పరులు ఉన్నట్టుగా సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఇద్దరు మావోయిస్ట్ వృద్ధ దంపతులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి నుంచి తుపాకులు, బాంబులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆ కలెక్టర్లు జైలుకు పోతారు

### మైనంపల్లి హనుమంతరావు



**యదార్థవాది, యాదాద్రి, 2 డిసెంబర్ :** మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు శనివారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కు 70 సీట్లు పక్కా. గాలి గట్టిగా వీస్తే 85 వరకు రావొచ్చు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కు ఫస్ట్ ప్రయార్టీ ఇస్తాం. అసెండ్ భూములను బీనామీలా పేరు మీద రాసిన కలెక్టర్లు జైలు కు పోవడం ఖాయమని అన్నారు.

## పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

### ఉత్తుత్తదేనని నిర్ధారణ

**బెంగళూరు, 2 డిసెంబర్ :** బెంగళూరులో స్కూల్స్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. నగరంలోకి 15 ప్రముఖ స్కూల్స్కు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. ఈ ఉదయం స్కూల్స్ ప్రారంభమైన తర్వాత సిబ్బంది తమ మెయిల్స్ యాక్సెస్ చేసినప్పుడు అందులో స్కూల్లో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక మెసేజ్ కనిపించింది. దీంతో అలర్ట్ అయిన స్కూల్స్ యాజమాన్యాలు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం పంపించి విద్యార్థులను ఇళ్లకు పంపించాయి. బాంబులు పెట్టారనే విషయం తెలియగానే విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లారు. వెంటనే స్కూల్స్కు చేరుకొని తమ పిల్లలు క్షేమంగా బయటకు రావాలని ప్రార్థించారు. పిల్లలంతా క్షేమంగా బయటకు వచ్చేంత వరకు అంతా ఉత్కంఠగా ఎదురుచూశారు. బసవేశ్వర నగర్, సదాశివనగర్ ప్రాంతాల్లోని స్కూల్స్కు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. మరోవైపు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో స్కూల్స్కు సెలవు ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీసులు సూచించారు. ఇవి తప్పుడు ఈమెయిల్స్ కావచ్చుని అనుమానిస్తున్నారు. ఆ ఈమెయిల్స్ ఎవరు పంపించారనే దాన్ని ఆరా తీస్తున్నారు. కర్నాటక హోంమంత్రి డికె శివకుమార్ తన ఇంటి సమీపంలోని నీవ్ అకాడమీ స్కూల్ను సందర్శించారు. ఇవి ఉత్తుత్తి ఈమెయిల్స్ అయి ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఈమెయిల్ పంపిన వారిని 24 గంటల్లో అదుపులోకి తీసు కుంటామని ప్రకటించారు. వాస్తవానికి ఈ తరహా బెదిరింపు ఈమెయిల్స్ గతేడాది డిసెంబర్ ఒకటో తేదీన కూడా చాలా స్కూల్స్కు వచ్చాయి. అప్పుడు ఏకంగా 30 స్కూల్స్కు అలాంటి బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. కాని అవన్నీ ఫేక్ అని తర్వాత తేలింది.

## పిఠాపురంలో లోకేష్ పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి భాగం)

తప్పెటగుళ్ళు,మేళతాళాలు,భారీ బాణసంచా పేలుళ్ళ నడుమ నారా లోకేశ్ కు ఘన స్వాగతం పలికారు.ముందుగా పిఠాపురం నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు శ్రీవత్సవాయి లక్ష్మీదేవి మహిళలతో కలిసి నారా లోకేశ్ కు హారతి ఇచ్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే వర్మ గజమాలతో నారా లోకేశ్ ను ఘనంగా సన్మానించారు.అక్కడినుంచి నారా లోకేశ్ తన పాదయాత్రను కొనసాగిం చారు. చిత్రాడ గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను,సమస్యలను నారా లోకేశ్ కు మాజీ ఎమ్మెల్యే వర్మ వివరించారు.అదేవిధంగా ప్రజలు కూడా తండోపతండాలుగా తరలివచ్చి నారా లోకేశ్ కు సమస్యలు చెప్పుకున్నారు.పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు నారా లోకేశ్ పై పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు.వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,జనాలతో 216 జాతీయ రహదారంతా కిక్కిరిసిపోయింది. ఈ పాదయాత్ర చిత్రాడ గ్రామంనుంచి పిఠాపురం మహారాజా రైల్వే వారధి మీదుగా పిఠాపురం పట్టణానికి చేరుకుంది.దారి పొడవునా నారా లోకేశ్ జిందాబాద్,వర్మ జిందాబాద్ లతో మార్మోగిపోయింది..

ముళ్ల కంచెలు వేశాయి. దీంతో తెలంగాణ పోలీసులు కూడా ప్రాజెక్టు పరిసరాల్లో భారీగా మోహరించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకు ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. దీంతో సీఆర్పీఎఫ్ బలగాలు డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి.



ఉదయం 5 గంటల నుంచే ఒక్కో పాయింటును స్వాధీనం చేసుకుంటున్నాయి. కాగా, సాగర్ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటి విడుదల కొనసాగుతూనే ఉన్నది. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.కాగా, సాగర్ వివాదం నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో కీలక సమాశం జరుగుతున్నది. రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి సమావేశమయ్యారు. కేంద్ర జలసంఘం, కేఆర్ఎంబీ అధికారులు నేరుగా హాజరుకాగా, ఇరు రాష్ట్రాల కార్యదర్శులు, సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సాగర్, శ్రీశైలం డ్యాం, రిజర్వాయర్ల నిర్వహణ బాధ్యలు, వాటి పరిధిలో ఉన్న అనుబంధ ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు బదిలీచేసే అశంపై చర్చిస్తున్నట్లు సమాచారం.

## దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్1 మిషన్

**యదార్థవాది, న్యూఢిల్లీ, 2 డిసెంబర్ :** సూర్యుడి అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్ దూసు కెళ్తున్నది. అయితే ఆ శాటిలైట్‌లో ఉన్న ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ సౌర గాలుల స్టడీని ప్రారంభిం చింది. ఆ స్టడీకి చెందిన నివేదికను ఇస్రో రిలీజ్ చేసింది. ప్రస్తుతం సోలార్ పేలోడ్ తన ఆపరేషన్స్ సక్రమంగా చేస్తున్నట్లు ఇస్రో వెల్లడించింది. విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. దాంట్లో సోలార్ విండ్ ఐయాన్ స్పెక్ట్రోమీటర్, సూప్రా థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్ ఉన్నాయి. సూప్రా థర్మల్ పరికరం సెప్టెంబర్ 10వ తేదీ నుంచి యాక్షన్‌లో ఉంది. ఇక ఐయాన్ స్పెక్ట్రోమీటర్ శనివారమే తన పని ప్రారంభించింది. స్పెక్ట్రోమీటర్ పనితీరు బాగానే ఉందని ఇస్రో చెప్పింది. ఆదిత్య పేలోడ్ పరికరం తీసిన ఫోటోను ఇస్రో తన ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది. ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో ఉన్న ఎనర్జీ



తేడాలను ఈ ఫోటోలో గమనించవచ్చు. రెండు రోజుల్లో ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్ కౌంట్‌లో తేడా ఉన్నట్లు ఆదిత్య శాటిలైట్ గుర్తించినట్లు తెలుస్తోంది.

## జేడీ ఓటు..ఎవరికి చేటు

**యదార్థవాది, విజయవాడ, 2 డిసెంబర్ :** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మరోసారి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన విశాఖపట్నం నుంచే పార్లమెంటుకు పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఆయన రాజకీయ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. కొత్త పార్టీ అవసరం ఉందని ఇటీవల ఆయన చేసిన ప్రకటన కొంత రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. విశాఖ పార్లమెంటు నుంచి జనసేన తరుపున ఇప్పటికే పోటీ చేసి ఓటమి పాలయిన తర్వాత ఆయన పార్టీకి గుడ్ బై చెప్పి వచ్చేశారు. స్వతంత్రంగా పార్టీ పెట్టడమా? లేక ఆమ్ ఆద్మీ వంటి పార్టీలో చేరి ఆయన అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారా? అన్నది ఆసక్తి కరంగా మారింది.ఆయన టీడీపీ, వైసీపీలు కాకుండా కొత్త పార్టీ పెట్టి అభ్యర్థిగా పోటీ చేయడానికి మాత్రం అంతా సిద్ధం చేసుకుంటున్నారు. విశాఖపట్నంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. అక్కడి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానంటూ హామీ ఇస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలోనూ ఆయన వైఖరి స్పష్టంగానే ఉంది. అవసరమైతే బిడ్ వేస్తామని కూడా ఆయన ప్రకటించారు. అలా ఆయన విశాఖ నుంచే మరోసారి పోట ?చేయడానికి జేడీ లక్ష్మీనారాయణ రెడీ అవుతున్నారు. ఈసారి జనసేన, టీడీపీ పొత్తు ఖరారు కావడంతో ఆయన కొత్త పార్టీ నుంచే అభ్యర్థిగానే పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఆయన పోటీలో ఉంటే ఎవరికి నష్టమన్న లెక్కలు రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వేసుకుంటుండటం విశేషం.జేడీ లక్ష్మీనారాయణకు సొంత ఇమేజ్ ఉంది. ఆయనకంటూ కొంత ఓటు బ్యాంకు సహజంగానే ఉంటుంది. నిజాయితీ కలిగిన అధికారిగా పేరుండటమే కాకుండా, సామాజికవర్గం పరంగా కూడా కొంత కలసి వచ్చే అంశమే. పైగా విశాఖ వంటి నగరంలో అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఉండటం కూడా జేడీకి కలసి వచ్చే అంశంగానే పరిగణిస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీ వల్లనే టీడీపీ అభ్యర్థి భరత్ తక్కువ ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన పురంధ్రీశ్వరికి 34 వేలు ఓట్లు రాగా, జనసేన తరుపున బరిలో నిలిచిన జేడీ లక్ష్మీనారాయణకు 2.88 లక్షల ఓట్లు వచ్చాయి. కొంత పార్టీ, మరికొంత వ్యక్తిగత ఇమేజ్‌తోనే ఆయనకు ఆ స్థాయి ఓట్లు వచ్చాయి.ఇప్పుడు జనసేన, టీడీపీ అభ్యర్థి బరిలో ఉన్నప్పటికీ, జేడీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ఆ కూటమికే నష్టమన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన ఓట్లన్నీ జేడీకే పడతాయన్న టాక్ బలంగా వినపడుతుంది. దీంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా లక్ష్మీనారాయణ సొంతం చేసుకునే అవకాశముంది. అందువల్ల జేడీకి వచ్చే ప్రతి ఓటు టీడీపీ, జనసేన కూటమికి పడేవేవన్న లెక్కలు బాగా వినపడుతున్నాయి. అందుకే టీడీపీ జేడీని పార్టీలోకి ఆహ్వానించేందుకు సిద్ధమయిందని మొన్నటి వరకూ వార్తలు హల్ చల్ చేశాయి. కానీ దానిపై జేడీ క్లారిటీ ఇచ్చేశారు. ఆయన కొత్త పార్టీ ఎప్పుడు పెడతారు? ఏ పార్టీ అన్నది ఇప్పుడు పొలిటికల్‌గా హాట్ టాపిక్ అయింది.

## ఐదు రాష్ట్రాల ఫలితాల తర్వాతే కాంగ్రెస్ ఫ్యూచర్ పై క్లారిటీ

**యదార్థవాది, న్యూఢిల్లీ, 2 డిసెంబర్ :** దాదాపు 130 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ బీజేపీ వేవ్‌తో ఒక్కసారిగా నీరస పడిపోయింది. వరుసగా అన్ని చోట్లా అధికారం కోల్పోతూ వచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కర్ణాటక మాత్రమే. మిగతా అన్ని చోట్లా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బీజేపీ హవానే కొనసాగుతోంది. వారసత్వ రాజకీయాలు అన్న మరక చెరుపుకునేందుకు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడడం లేదు. అందుకే అధ్యక్ష పదవిని మల్లికార్జున్ ఖర్గేకి అప్పగించి కొంత వరకూ తమపై ఉన్న ఆ మచ్చని తొలగించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. అయినా సరే...ఖర్గే ఓ కీలుబొమ్మ అని ప్రచారం చేస్తున్నాయి మిగతా పార్టీలు. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎక్కడ పోటీ చేసినా చావోరేవో అని పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది ఆ పార్టీకి. ఇంత కష్టకాలంలో కాంగ్రెస్‌ని ఆదుకుంది కర్ణాటక. సౌత్‌లో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఒకే ఒక రాష్ట్రాన్ని తమ ఖాతాలో వేసుకుంది. బీజేపీతో ప్రత్యక్ష యుద్ధం చేస్తున్న సమయంలో ఈ విజయం కాంగ్రెస్‌కి ఫుల్ కిక్ ఇచ్చింది. దాదాపు పట్టు కోల్పోతోందన్న సమయంలో కర్ణాటకను గెలుచుకోవడం సానుకూల సంకేతాలిచ్చింది. అధికారంలోకి వచ్చిన తరవాత పరిపాలన ఎలా ఉంది..? ఎంత వరకూ ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నది తరవాత సంగతి. ముందైతే ఆ అధికారం సాధించుకోవడమే కీలకం. ఈ విషయంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ఇదే సక్సెస్ ఫార్ములాని ఇకపైనా కొనసాగించాలని చూస్తోంది. ఇక్కడ మరో విషయం ముఖ్యంగా చెప్పుకోవాలి. దాదాపు ఏడాదిగా కాంగ్రెస్ పార్టీ చాలా యాక్టివ్‌గా కనిపిస్తోంది. అందుకు కారణం రాహుల్ గాంధీ. అంతకు ముందు రాహుల్ ప్రత్యక్ష రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపించలేదన్న విమర్శలొచ్చాయి. కానీ...ఉన్నట్టుండి ఆయన తెరపైకి వచ్చారు. సీనియర్లందరూ రాజీనామాలు చేస్తున్న సమయంలోనే పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. అసలు ఆయన వల్లే సీనియర్‌లు బయటకు వెళ్లిపోయారన్న వాదనలూ వినిపించాయి. కానీ రాహుల్ మాత్రం అవేవీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. భారత్ జోడో యాత్రతో పార్టీ గ్రాఫ్ కొంత వరకూ పెంచగలిగారు. ఆ ప్రభావం కర్ణాటక ఎన్నికల ఫలితాలపై చాలా స్పష్టంగా కనిపించిందన్నది నిపుణుల విశ్లేషణ. ఇప్పుడు 5 రాష్ట్రాల ఎన్నికలు ఆ పార్టీకి మరో పరీక్ష పెట్టాయి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, తెలంగాణ, రాజస్థాన్‌లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ 5 రాష్ట్రాల్లో ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో కాంగ్రెస్‌కి కాస్త పాజిటివ్ వేవ్ కనిపిస్తోందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. రాజస్థాన్‌లో మాత్రం అధికారం కోల్పోయే అవకాశముందని అంచనా వేశాయి. మిజోరం సంగతి పక్కన పెడితే మిగతా నాలుగు రాష్ట్రాల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్నది ఎగ్జిట్ పోల్స్ అంచనా. అఫ్‌కోర్స్..ఫలితాలు వస్తే తప్ప ఈ అంచనాలు నిజమా కాదా అన్నది తేలదు. కానీ ఇప్పటికి జస్ట్ అనలైజ్ చేసుకోడానికి మాత్రం ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు పనికొస్తాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల ఫోకస్ మరింత పెరిగింది. సింపుల్‌గా చెప్పాలంటే కాంగ్రెస్‌కి ఇవి సెమీ ఫైనల్స్ లాంటివి. ఈ ఎలక్షన్స్‌లో కాస్త గట్టిగా నిలబడితే కానీ లోక్‌సభ ఎన్నికలకు కొంత బూస్ట్ వస్తుంది. అన్ని ఫలితాలపైనా భారీ అంచనాలే పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. కాకపోతే...మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఏ మేరకు రాణించగలుగుతుందన్నదే ఇక్క అత్యంత కీలకం. మధ్యప్రదేశ్‌లో కొంత వరకూ బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. అది కాంగ్రెస్‌కి ఏ మేరకు మేలు చేస్తుందన్నది చూడాలి. ఇక రాజస్థాన్‌లో కాంగ్రెస్ అంతర్గత కలహాలతో సతమతమైంది. ఈ కారణంగానే కొంత వరకూ నమ్మకం కోల్పోయిందన్నది పొలిటికల్ సర్కిల్‌లో వినిపిస్తున్న వాదన. 1998 నుంచి రాజస్థాన్ ఎలక్షన్ సినారియోని గమనిస్తే...కాంగ్రెస్ ఎప్పుడూ వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేదు.ఈసారి గెలిస్తే మాత్రం అది సంచలనమే అవుతుంది. మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్ తెగల జనాభా దాదాపు 21%గా ఉంది. అన్ని పార్టీల దృష్టి వీరిపైనే. అయితే...దేశంలో వెనకబడిన వర్గాలపై ఎక్కువగా దాడులు జరుగుతున్న రాష్ట్రంగా కొంత చెడ్డ పేరు తెచ్చుకుంది మధ్యప్రదేశ్. ఇది బీజేపీకి కొంత వరకూ నష్టం కలిగించే అవకాశముంది. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ గట్టిగానే ప్రచారం చేసింది. ప్రభుత్వ వ్యతిరేకతనే అస్త్రంగా మలుచుకుంది. కానీ ఈ అస్త్రం పని చేసిందా లేదా అన్నది తేలాలి. తెలంగాణలోనూ కాంగ్రెస్‌కి కొంత సానుకూలత ఉన్నట్టే కనిపిస్తోంది. కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ని ఢీకొట్టేందుకు దాదాపు 24 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూటమి ఏర్పాటు చేశాయి.



**యదార్థవాది, సంగారెడ్డి 29 నవంబర్ :** జహీరాబాద్ మండలం బూచినెల్లి సమీపంలో ఓ కారు ప్రమావశాత్తు బోల్తా పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించినలో కారులో 2 క్వింటాళ్ల గంజాయి పొట్లాలను చూసి అవాక్కయ్యారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల నుంచి ముంబయికి గంజాయి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన స్మగ్లర్లు కారును గంజాయిని అక్కడే వదిలేసి పరారైనట్లు తెలిసింది. గంజాయిని కారును స్వాధీనం చేసుకొని చిరాగ్‌పల్లి ఠాణాకు తరలించి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## కోట్లలో బెట్టింగ్‌లు...

### బెట్టింగ్‌లో అధికంగా ఆంధ్రా వారే

**యదార్థవాది,అశ్వారావుపేట, 2 డిసెంబర్ :** నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో పోటి చేసిన అభ్యర్థులు తమ భవిత్వం తేలే క్షణాలు కోసం ఎదురుచూస్తుంటే వారిపై పందెపు రాయుళ్ళు కోట్లల్లో బెట్టింగ్‌లు కడుతున్నారు. సరిహద్దులోని ఆంధ్రాకు చెందిన పలువురు బెట్టింగ్ రాయుళ్ళు కూడ భారీ స్థాయిలో పందెలు కడుతున్నారు. ఒక్క అశ్వారావుపేట నియోజక వర్గంపైనే అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి ప్రాంతాలతోపాటు సరిహద్దులోని ఏపి గ్రామాలైన వేలేరుపాడు, కుక్కునూరు,చింతలపూడి, జంగారెడ్డి గూడెం, తాడేపల్లిగూడెం,భీమవరం,ఏలూరు పరిసరాల్లోని బెట్టింగ్ రాయుళ్ళు భారీగానే పందాలు కాసారు. అశ్వారావుపేట అభ్యర్థులపైనే కాక రాష్ట్రం,జిల్లాలో వచ్చే ఫలితాలపైనే పందెపు రాయుళ్ళు కోట్లలో పందాలు కాసారు. అభ్యర్థులకంటే ఎక్కువగా పందాలు కాసిన బెట్టింగ్ రాయుళ్ళు శుక్రవారం,శనివారంలలో నియోజకవర్గంతోపాటు జిల్లాలోని అనేక ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల నాడి ఎలా ఉంది,పోలింగ్ శాతం ఏ విధంగా జరిగింది. బెట్టింగ్ రాయుళ్ళు కాసిన పందాలకు ఫలితం దక్కుతుందా అనే దానిపై లోతైన విశ్లేషణ చేస్తున్నారు. నేరుగా గ్రామాలలో తిరగటం ద్వారా,ఫోన్‌ల ద్వారా తెలిసిన వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రతి చోట అభ్యర్థుల ప్లస్ ఏమిటి, మైనస్ ఏమిటనే దానిపై పందెపు రాయుళ్ళు లోతైన విశ్లేషణకు పూనుకున్నారు. అభ్యర్థుల కంటే బెట్టింగ్ రాయుళ్ళల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

## మూడు రోజులు పాటు 144 సెక్షన్ అమలు

**యదార్థవాది, అశ్వారావుపేట-2 డిసెంబర్ :** ఈ నెల 5వ తేది వరకు మూడు రోజులు పాటు 144 సెక్షన్ అమలులో ఉంటందని అశ్వారావుపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఆదివారం ఉదయం జరిగే ఫలితాల లెక్కింపు జరుగుతుందన్నారు. ఈ సమయంలో ఆయా పార్టీల అభ్యర్థులు విజయోత్సవాల ర్యాలీలు,డీజే సౌండ్స్, బైక్ ర్యాలీలు, బాణా సంచాలు కాల్చడం,ప్రజలు ఒకే చోట గుమిగూడ కూడదని అయన హెచ్చరించారు. కావునా ప్రజలు సహకరించాలని కోరారు.

## మాన్యత వృద్ధాశ్రమానికి అడల్ట్ డైపర్స్ అందజేసిన టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్

**యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ :** టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కాకుమాను జ్యోతి మరియు హెచ్‌పి ఫౌండేషన్, మాతృదేవో ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కొమ్ము ప్రవీణ్ కుమార్ స్పాన్సర్ చేసిన అడల్ట్ డైపర్స్ ను ఉప్పల్ లోని మాన్యత వృద్ధాశ్రమం లోని 100 మంది వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైల్ టాటా మణి ఛారిటబుల్ సభ్యుల తో పాటు 100 మంది వృద్ధులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సినీ నటుడు ప్రభుదేవా



**యదార్థవాది, శ్రీకాళహస్తి, 2 డిసెంబర్ :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సినీ నటుడు ప్రభుదేవా రాహు కాల సమయం లో ప్రత్యేక రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు, ముందుగా వీరికి ఆలయ దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికిన ఎ.ఈ.ఓ ధనపాల్ అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. దక్షిణామూర్తి సన్నిధి వద్ద వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థప్రసాదాలు ఎ.ఈ.ఓ ధనపాల్ ప్రభుదేవా కు అందజేశారు ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్, హరి యాదవ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవంను పురస్కరించుకొని ఫేవర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఆసుపత్రి అర్ఎంఓ జయలక్ష్మి, సామాజిక కార్యకర్త జ్యోతిరెడ్డి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ "జాతీయ అధ్యక్షులు రంగయ్య శాసం. పలువురు పర్యావరణ వాదులు పాలొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు హైకమాండ్ అలర్ట్

యదార్థవాది, హైదరాబాద్, 2 డిసెంబర్ : తెలంగాణ ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ముందుగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. అయితే, ఎగ్జిట్ పోల్స్ అన్ని పార్టీల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరి ఫైట్ జరగుతుందని.. హంగ్ వచ్చే అవకాశముందని కొన్ని సర్వేలు చెప్పగా.. మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ దే పై చేయి ఉంటుందని ప్రకటించాయి. అయితే, కాంగ్రెస్ గెలుస్తుందన్న ఊహగానాల మధ్య కాంగ్రెస్ హై కమాండ్ అప్రమత్తం అయింది. గెలిచిన ఎమ్మెల్యేలు చేజారకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి చాలా పకడ్బందీగా వ్యవహరించేందుకు సమాయత్తమవుతోంది. తమ పార్టీ అధికారంలోకి వస్తుందని గట్టిగా నమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో పరిస్థితిని పరిశీలించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపిస్తోంది. సాయంత్రం వరకు డీకే శివకుమార్ హైదరాబాద్ కు రానున్నారు. ఇప్పటికే అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ పలు సూచనలు చేసింది.. గెలిచిన అభ్యర్థులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు రావాలని ఆదేశించింది. అంతేకాకుండా.. తెలంగాణకు ఏఐసీసీ పెద్దలను కూడా రంగంలోకి దింపింది హైకమాండ్.. ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణకు రానున్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చిదంబరం, సుశీల్ కుమార్ షిండే, సూర్జేవాలాకు టీకాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలను అప్పగించింది. ఉదయాన్నే చిదంబరం, షిండే, సూర్జేవాలా హైదరాబాద్‌కు రానున్నారు. ఏఐసీసీ పెద్దలు ఎన్నికల ఫలితాలపై పరిశీలన జరపడంతోపాటు గెలిచిన అభ్యర్థులకు పలు సూచనలు చేయనున్నారు. అంతేకాకుండా.. హైదరాబాద్ వచ్చిన ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు.

## అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం

యదార్థవాది, నాగర్ కర్నూల్, 2 డిసెంబర్ : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో సెక్టార్ మీటింగ్ లో స్త్రీల పై హింస గృహహింస, వరకట్న వేధింపులు, లైగింక వేధింపులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలకి, బాలికలకీ, కొల్లాపూర్ సీడీపీఓ వెంకటరమణ పుట్టపాగా సునీత సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అర్షియా కౌన్సిలర్,అంగన్వాడి టీచర్లు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సఖి కేంద్రం 24/7 పని చేస్తుంది. ఈ ఆఫీస్ ద్వారా కౌన్సెలింగ్, పోలీస్ సహాయం, న్యాయ సలహాలు, వైద్య సేవలు అవసరమున్న భాదితులకు 5 రోజుల తాత్కాలిక వసతి, మరియు బాధిత మహిళా వివరాలు గోప్యం గా ఉంచుతారు. జిల్లాలో హింసకిలోను అవుతున్న బాధిత మహిళలు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెం. 181 సఖి ఆఫీస్ నెం. 99519 40181 సంప్రదించగలరు. ఆఫీస్ చిరునామా: వైభవ్ గార్డెన్స్ ప్రక్కన కొల్లాపూర్ క్రాస్ రోడ్ నాగర్ కర్నూల్.

## గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

(మొదటి పేజీ తరువాయి భాగం)

విరుచుకుపడింది. హమాస్‌ను తుదముట్టించేంత వరకు యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహూ మాటలను నిజంచేస్తూ.. ఆ దేశ సైన్యం గాజా స్ట్రిప్‌పై బాంబుల వర్షం కురించింది. దీంతో కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 178 మంది పాలస్తీనా ప్రజలు మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడినట్లు తెలిపింది. ఈ దాడులతో గాజాలో మళ్లీ ఆసుపత్రుల్లో దారుణపరిస్థితులు ఏర్పడుతాయని ఐక్యరాజ్య సమితికి చెందిన పలు సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అక్టోబర్ 24న జరిగింది. మొదట నాలుగు రోజులే ఒప్పందం చేసుకున్నప్పటికీ, తర్వాత బందీల విడుదల కోసం మరో మూడు రోజులు పెంచారు. దీంతో ఇరువైపుల నుంచి దాడులు జరగలేదు. ఈ ఏడు రోజుల్లో గాజాకు మానవతా సాయం అందడంతోపాటు ఇరుపక్షాల మధ్య బందీల విడుదల జరిగింది. అయితే గడువు శుక్రవారం ఉదయంతో ముగియడంతో కాల్పుల విరమణను ఇంకొన్నిరోజులపాటు కొనసాగించాలని అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ కాల్పులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గాజాలో మరోసారి మారణహోమం కొనసాగుతున్నది.

వెళతాను. అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు.

రాష్ట్రంలో మరల పూర్వ వైభవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వచనం ఇవ్వమని కోరాను. నా శేష జీవితం ప్రజలకు అంకితం. ఈ నాలుగు రోజులు రాజకీయాలు మాట్లాడను. ఈ కలియుగంలో త్వరగా ప్రతీదీ మర్చిపోతాం.. ఇబ్బంది పెడితే మర్చిపోం. గచ్చిబౌలీలో జరిగిన ఐటీ ఉద్యోగుల సమీకరణకు ఏకగ్రీవంగా అందరూ వచ్చారు. నా బాగు కోరి అందరూ అనునిత్యం ప్రార్థించారు, కొంతమంది ప్రాణ త్యాగాలు చేసారు. శుక్రవారం నాడు కలియుగంలో ధర్మాన్ని పరిరక్షించడానికి వచ్చిన వెంకటేశ్వర స్వామిని ధర్మాన్ని కాపాడటానికి దర్శనం చేసుకున్నా.



ఇవాళ శక్తి స్వరూపిణి దుర్గమ్మ దర్శనం చేసుకుని దుష్టుల్ని శిక్షించమని కోరాను. నా కష్టంలో భారతీయులంతా స్పందించారు. విదేశాల్లో సైతం నాకోసం ప్రార్థనలు చేసారని అన్నారు.

## సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ రికార్డు

యదార్థవాది, సికింద్రాబాద్, 2 డిసెంబర్ : సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు నమోదు చేసింది. నవంబర్ 2023లో ప్రయాణీకుల రవాణా ద్వారా ఆర్జించిన ఆదాయం రూ. 469.40 కోట్లు మరియు 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా గత ఆర్థిక సంవత్సరం నవంబర్ నెలతో పోలిస్తే ఇదే అత్యధికం.

దక్షిణ మధ్య రైల్వే 2023లో ప్రయాణీకులు మరియు సరుకు రవాణా విభాగాల్లో గత ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా నవంబర్ నెలలో పోలిస్తే ఇదే అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. నవంబర్ 2023లో జోన్ ప్రయాణీకుల ఆదాయాన్ని రూ. 469.40 కోట్లుగా నమోదు చేసింది. అదేవిధంగా, జోన్ 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా మరియు రూ. 1131.13 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని నవంబర్, 2023లో సాధించింది, ఇది ఏ ఆర్థిక సంవత్సరంలో నవంబర్ నెలతో పోలిస్తే ఈ నెలలో అత్యధిక పనితీరు కనబర్చింది. జోన్ నిరంతరం ప్రయాణీకుల రవాణాను పర్యవేక్షిస్తుంది, తద్వారా సాధ్యమయ్యే చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి మరియు నడపడానికి. దక్షిణ మధ్య రైల్వే 64 ప్రత్యేక రైళ్లను (342 ట్రిప్పులు) నిర్వహించింది. వీటిలో నవంబర్, 2023లో ఈ రైళ్ల ద్వారా 3.39 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. అదనంగా, జోన్ అవకాశం మరియు డిమాండ్ ఉన్న చోట అదనపు కోచ్లతో రైళ్లను నిరంతరంగా పెంచుతోంది. ప్రయాణీకుల ఆదాయం పరంగా, జోన్ నవంబర్ 2023లో రూ. 469.40 కోట్ల ఆదాయాన్ని సాధించింది, ఇది గత సంవత్సరం (రూ. 436.46 కోట్లు) కంటే 7% ఎక్కువ.

అదే సమయంలో, జోన్ కొత్త ట్రాఫిక్ స్ట్రీమ్లను మరియు కొత్త గమ్యస్థానాలను జోడించడం ద్వారా తన సరుకు రవాణా వ్యవస్థ



ను విస్తృతం చేయడానికి ప్రాముఖ్యతనిస్తోంది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న రద్దీని బలోపేతం చేస్తుంది. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా నవంబర్ నెలలో 11.573 ఎం.టి ల సరుకులను రవాణా చేయడం ద్వారా జోన్ అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో (10.479 ఎం.టి లు) గత సంవత్సరం సరుకు రవాణా లోడింగ్ కంటే ఇది 10% ఎక్కువ. బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఆహార ధాన్యాలు, ఎరువులు మొదలైన అన్ని వస్తువులలో సరుకు రవాణాలో మెరుగుదల స్పష్టంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాన్ని సాధించినందుకు గాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ అధికారులు మరియు సిబ్బంది, ఆపరేటింగ్, కమర్షియల్ టీమ్ను అభినందిం చారు. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అత్యుత్తమ పనితీరును సాధించేందుకు అన్ని డివిజన్లు, ప్రధాన కార్యాలయాల సిబ్బంది, అధికారులు ఒకే విధమైన పంథాను కొనసాగించాలని సూచించారు.

## ఏపీ టీడీపీలో ఎగ్జిట్ జోష్...

యదార్థవాది, విజయవాడ, 2 డిసెంబర్ : తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీది విచిత్ర పరిస్థితి. ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్కు మద్దతు తెలుపుతున్నాయి. నాయకత్వం మాత్రం వ్యూహాత్మకంగా సైలెంట్ గా ఉంది. కొన్నిచోట్ల బిజెపి, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాల్లో టిడిపి జెండాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులను నియంత్రించే స్థితిలో నాయకత్వం లేదు. అయితే అసలు టిడిపి వ్యూహం అనేది ఏంటన్నది ఎవరికీ అంతు పట్టడం లేదు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవాలన్న బలమైన ఆకాంక్ష టిడిపిలో ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. తెలంగాణ ఎన్నికల ఫలితాల పర్యవసానాలు ఏపీ పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి రేవంత్ రెడ్డి సీఎం అయితే తెలుగుదేశం పార్టీలో ఒక ఊపు వచ్చే అవకాశం ఉంది. కచ్చితంగా అది వచ్చే ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశానికి ఒక టానిక్ లా పనిచేస్తుంది. గత ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఏ స్థాయిలో వైసీపీకి సహాయం చేసిందో అందరికీ తెలిసిందే. ఏపీలో వ్యాపారస్తుల మూలాలు, సినీ రంగం ప్రభావం వంటి వాటితో జగన్కు కేసిఆర్ చాలా రకాలుగా సహాయ సహకారాలు అందించారు.వైసిపి గెలుపునకు ఇదో ప్రధాన కారణమైంది.తెలుగుదేశం పార్టీ సైలెంట్ గా ఉన్నా.. మెజారిటీ క్యాడర్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి జై కొట్టినట్టు వార్తలు వచ్చాయి. ప్రధానంగా ఓ ప్రధాన సామాజిక వర్గం కాంగ్రెస్కు బాహటంగానే మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. అది తమ వల్లనేనని.. చంద్రబాబుకు ఇబ్బందులు పెట్టడం వల్లే అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ఓడిపోయాయని ప్రచారం మొదలు పెడతారు. జనసేనలో సైతం ఓ రకమైన ఆలోచన తీసుకొస్తారు. ఒకవేళ తెలంగాణతో పాటు మిగతా రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్కు అనుకూల ఫలితాలు వస్తే చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తారు.

ఒక్క తెలంగాణ ఫలితం తోనే ఏపీ రాజకీయాల్లో టిడిపి అనుసరించే వ్యూహం ఆధారపడి ఉంది. అయితే బీ ఆర్ఎస్ గెలిచినా.. బిజెపికి ఆశించిన స్థాయిలో స్థానాలు వచ్చినా.. అది తెలుగుదేశం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎటువంటి పర్యవసానాలకైనా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది. తెలంగాణ ఫలితాల తరువాతే సరికొత్త వ్యూహాలను అమలు చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

## సీబీఎస్ఈలో మార్కులుండవు

యదార్థవాది, న్యూఢిల్లీ, 2 డిసెంబర్ : సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్ష ఫలితాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక ప్రకటన చేసింది. ఇకపై 10, 12వ తరగతి పరీక్షల ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ ప్రకటించబోమని తెలిపింది. వీటితోపాటు మార్కుల శాతాన్ని కూడా వెల్లడించమని స్పష్టంచేసింది. సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ ఈ విధంగా స్పందించింది. ఒకవేళ విద్యార్థి ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ప్రస్తావిస్తే.. వాటిలో 5 ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్య కో?సం ఆ వివరాలు అవసరమని భావిస్తే.. ఆ విద్యార్థి చదివిన విద్యా సంస్థ ఆ మార్కులు, మార్కుల శాతం, డిస్టింక్షన్ తదితర వివరాలను అందిస్తుందని తెలిపింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు సీబీఎస్ఈ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల మార్కుల శాతాన్ని గణించే పద్ధతిని వివరించాలని సీబీఎస్ఈ కి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దాంతో, ఈ వివరాలను సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ డాక్టర్ సన్యాం భరద్వాజ్ అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. సీబీఎస్ఈ బైలాస్‌లో సబ్‌సెక్షన్ 40.1 చాప్టర్7 ప్రకారం విద్యార్థులకు డివిజన్, డిస్టింక్షన్ లేదా అగ్రిగేట్ ఇవ్వ కూడదని నిర్దేశిస్తుంది. దీనిపై విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 011-22509256-59, 22041807-08 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఇదిలా ఉండగా.. వచ్చేఏడాది (2024) నిర్వహించనున్న సీబీఎస్ఈ 10, 12వ పరీక్షలకు సంబం ధించిన డేటా షీట్(పరీక్షల షెడ్యూలు) విడుదలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే పరీక్షల షెడ్యూలులోపాటు, ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూలును కూడా ప్రకటించనున్నారు. విద్యార్థులు పరీక్షల వివరాలను తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా వెబ్‌సైట్ చూడాలని అధికారులు సూచించారు. విద్యార్థుల మార్కులకు సంబంధించి డివిజన్లు, డిస్టింక్షన్లను ప్రకటించకూడదని సీబీఎస్ఈ తీసుకున్న నిర్ణయాన్ని విద్యావేత్తలు స్వాగతిస్తున్నారు. ఈ నిర్ణయం నూతన విద్యా విధానం లో భాగంగా సీబీఎస్ఈ తీసుకుంది. ఈ నిర్ణయం విద్యార్థులపై విద్యాపరమైన ఒత్తిడిని తగ్గించడంతో పాటు, వారిని సమగ్ర విద్యా సముపార్జన దిశగా ప్రోత్సహిస్తుంది. పరీక్షలు, మార్కుల ఒత్తిడి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం గణనీయమైనదని, సీబీఎస్ఈ తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యార్థులపై ఒత్తిడి చాలావరకు తగ్గుతుందని విద్యావేత్తలు భావిస్తున్నారు.మరోవైపు, ఈ నిర్ణయం విద్యార్థుల్లో పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థుల్లో పోటీతత్వం దెబ్బతినడం, అధిక మార్కులు సాధించాలన్న స్ఫూర్తి కొరవడడం, మంచి ఫలితాలు సాధించి గుర్తింపు పొందే అవకాశం లేకపోవడంతో ఆసక్తి తగ్గిపోవడం.. వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.2020 జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా.. సీబీఎస్ఈ పరీక్షల విధానంలో మార్పులు చేయాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ ముసాయిదా కమిటీ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. రెండు టర్మ్‌ల్లో పరీక్షలను సీబీఎస్ఈ 12వ తరగతిలో నిర్వహించే విధానం మళ్లీ రానుంది. గత సంవత్సరం 10, 12 తరగతుల వార్షిక ఫలితాల మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. 11, 12 తరగతుల కోసం ప్రస్తుతం పాఠ్యాంశాలను సైన్స్, ఆర్ట్స్/హ్యూమానిటీస్, కామర్స్‌లుగా విభజిస్తున్న క్రమంలో.. ఈ విధానాన్ని తొలగించాలని కమిటీ ప్రతిపాదించింది. ఇలా బోర్డు పరీక్షలో తొలి సంస్కరణను 2005లో చేపట్టారు. మళ్లీ 2009లో పదో తరగతికి సీసీఈ (కంటిన్యువస్, కాంప్రెహెన్సివ్ ఎవల్యూషన్) విధానాన్ని ప్రవేశపెట్టారు. 2017లో మళ్లీ.. ఇలాంటి విధానాన్ని తొలగించి మళ్లీ పాత విధానాన్నే అమలు చేశారు. కరోనా సందర్భంగా.. 10, 12 తరగతుల వార్షిక పరీక్షలను ఏడాదికి రెండు విడతలుగా నిర్వహించారు. మళ్లీ గతేడాది నుంచి ఒకే పరీక్ష నిర్వహించేలా పాత పద్ధతిని అమలు చేశారు. గణితం అంటే విద్యార్థులకు భయం ఉంటుంది.



యదార్థవాది, కడప, 2 డిసెంబర్ : కడప జిల్లాలో పాఠశాల గేటుకు ఉరేసుకుని వ్యక్తి మృతి చెందాడు. అట్లూరు మండలం కోనరాజుపల్లె పాఠశాల గేటుకు ఉరేసుకుని గంపల చిన్న ఎల్లయ్య (37) మృతి చెందాడు. ఎల్లయ్య మృతి పై స్థానికులు, కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎల్లయ్య మృతికి ఆర్థిక కారణాలని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## టిటిడి నిర్ణయాలను తప్పుబట్టిన బిజెపి లక్ష్మణ్

యదార్థవాది, తిరుమల, 2 డిసెంబర్ : 600 సంవత్సరాల చరిత్ర గల తిరుమల పార్వేట మండపం జీర్ణోధరణ పురావస్తు శాఖ అనుమతితో జరిగిందా లేదా అనేదానిపై విచారణ జరగాలని తెలంగాణ బిజేపీ నేత కె.లక్ష్మణ్ కోరారు..శ్రీవారి దర్శనార్థం తిరుమల వచ్చిన ఆయన ఇవాళ వీఐపీ ప్రారంభ విరామ సమయంలో స్వామివారిని దర్శించుకొని మ్రొక్కులు చెల్లించారు... అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భావితరాలకు మన పురాతన సంప్రదాయలను తెలియపరచాల్సిన అవసరం టీటీడీ పై ఉందన్నారు. శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలు ధార్మిక కార్యక్రమాలకు, దేవాలయాలు నిర్మణాలకే ఖర్చు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిర్వహించే మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయరాదన్నారు. టీటీడీ బడ్జెట్ లో యేటా 1% నిధులు తిరుపతి నగరాభివృద్ధికి కేటాయించాలన్న నిర్ణయం వెనక్కు తీసుకోవడం సంతోషకరమని, భవిష్యత్తులో ఈ విధమైన ధార్మికేతర కార్యక్రమాలకు నిధులు కేటాయించే నిర్ణయాలను టీటీడీ బోర్డు తీసుకోకూడదని లక్ష్మణ్ కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రోజా

యదార్థవాది, తిరుమల, 2 డిసెంబర్ : తిరుమల శ్రీవారిని మంత్రి రోజా దర్శించుకున్నారు ఉదయం తిరుమల వెళ్ళిన ఆమె ఇవాళ స్వామివారికి జరిగే నైవేద్యం విరామ సమయంలో ఆలయంలోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు రంగనాయకుల మండపంలో మంత్రికి టిటిడి అధికారులు ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం తో పాటు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రి చుట్టూ అంత మంది సెక్యూరిటీ ఉన్నా... ఇవాళ వర్షంలో తడుస్తూ గొడుగు తన చేత్తో తానే పట్టుకుని వెళ్లారు.

## కౌంటింగ్ కు అన్ని రెడీ

యదార్థవాది, సంగారెడ్డి, 2 డిసెంబర్ : సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గ రుద్రారం గీతం యూనివర్సిటీ ప్రాంగణంలో సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్ల పూర్తి అయ్యాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుంది. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీటీవీ సీఆర్పీఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు. పటాన్చెరు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కు 14 టేబుల్ నుంచి 18కి పెంచిన ఎన్నికల అధికారులు 23 రౌండ్లలో లెక్కింపు కొనసాగుతుందని మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని అధికారులు చెప్పారు.

## కంచరపాలెంలో రివా డిజిటల్ ప్రెస్ లాబ్ ప్రారంభం



యదార్థవాది, కంచరపాలెం, 2 డిసెంబర్ : ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కోట్లాది రూపాయలతో విశాఖ కంచరపాలెంలో అత్యంత ఆధునిక "రీవా ట్రూ ఆర్జిబి కలర్స్ డిజిటల్ ప్రెస్" నెలకొల్పడం ఎంతో అభినందనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ లు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం కంచరపాలెంలో నూతనంగా నెలకొల్పిన రివా ట్రూ ఆర్.జి.బి కలర్స్ డిజిటల్ ప్రెస్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్స్, డిజైనర్లకు, ప్రజానీకానికి ఉపయుక్తంగా ఉండే విధంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నెలకొల్పిన ఆల్బమ్ డిజిటల్ ప్రెస్ సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

71.06శాతం పోలింగ్ జరిగిందన్నారు. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం పోలింగ్ నమోదు కాగా.. యాకుత్‌పురాలో అత్యల్పంగా 39.6శాతం పోలింగ్ నమోదైనట్లు వికాస్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్‌కు అవకాశం లేదని సీఈఓ తెలిపారు. ఆదివారం జరిగే కౌంటింగ్ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణ అంతటా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని.. 3కోట్ల 26లక్షల ఓట్లు కాగా పురుషుల కంటే మహిళల ఓట్లు ఎక్కువ ఉన్నాయని వెల్లడించారు. దేవరకద్రలో 10మంది ఉన్నా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ల మార్పిడి జరిగిందని.. ఆయా పార్టీ ఎజెంట్ల మధ్యనే స్ట్రాంగ్ రూమ్ కి తరలింపు జరిగిందని తెలిపారు. పోలింగ్ పై స్క్రూటినీ శుక్రవారం ఉదయం నుంచి జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని.. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలు భద్రతలో ఉన్నాయన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు.లెక్కింపు జరిగిన కూడా మళ్ళీ రెండు సార్లు ఈవీఎం లు లెక్కిస్తారన్నారు. ప్రతీ రౌండ్ కు సమయం పడుతుంది.. ఇఅఎ నిబంధనల ప్రకారం జరుగుతుందని వివరించారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లతో కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. 8.30 నిమిషాల నుంచి ఈవీఎం ల లెక్కింపు ఉంటుందని.. ప్రతి టేబుల్ కు 5 గురు ఉంటారు.. కౌంటింగ్ కోసం పూర్తిగా సిద్ధం అవుతున్నమన్నారు.

## కామారెడ్డిపై భారీ బెట్టింగ్

**యదార్థవాది, నిజామాబాద్, 2 డిసెంబర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ లు జోరుగా జరుగుతున్నాయి. తెలంగాణలో ఏపార్టీ అధికారంలోకి వస్తుంది..? ప్రధాన అభ్యర్థులు ఎవరు గెలుస్తారు..? అనే దానిపై బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. తెలంగాణలో హంగ్ వస్తుందంటూ పలువురు పందాలు కాసారు. మరీ ముఖ్యంగా కామారెడ్డిలో రేవంత్ రెడ్డి గెలుస్తారని కొంతమంది..కాదు కేసీఆర్ గెలుస్తారని మరికొంత మంది బెట్టింగ్ లు నడుస్తున్నాయి.సిద్ధిపేటలో హరీశ్ రావు మెజారిటీ గతం కంటే ఈ ఎన్నికల్లో తగ్గుతుందని, రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్, బండి సంజయ్, కోమటిరెడ్డి బ్రదర్స్,ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లారెడ్డి సహా పలువురు నేతలు పోటీ చేస్తున్న స్థానాలపై జోరుగా బెట్టింగులు ఊపందుకున్నాయి.ఈ బెట్టింగ్ ల్లో భాగంగా రూ.లక్ష రూపాయలు పందెంలో పెడితే డబుల్ వచ్చేలా అంటే రూ. లక్షకు రూ. రెండు లక్షలు ఇచ్చేలా బెట్టింగ్ లు జరుగుతున్నాయి. తెలంగాణ ఎన్నికలు పోలింగ్ పూర్తి అయ్యాక సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాక బెట్టింగులు జోరందుకున్నాయి. దీని కోసం నెల రోజుల క్రితమే బెట్టింగ్ రాయుళ్లు ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో మకాం వేశారు.బెట్టింగులు తెలంగాణ, హైదరాబాద్ లో నిర్వహిస్తే దొరికిపోతామనే భయంతో ఏపీలో కూర్చుని బెట్టింగ్ రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటూ పందాలు కాస్తున్నారు. దీని కోసం టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు. పలు యాప్ ల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా ఈ బెట్టింగుల నిర్వహణ జరుగుతోంది. ఈ బెట్టింగ్ లపై అనుమా నాలు వచ్చిన పోలీస్ శాఖ దానిపై దృష్టి పెట్టింది.కాగా..ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తెలంగాణ నేతల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ హవా అనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో ఆ పార్టీ ఫుల్ కాన్ఫిడెన్స్ తో ఉంది. దీని కోసం ఇప్పటినుంచి గెలిచాక తమ అభ్యర్థులను జాగ్రత్త చేసుకునే పనిలో పడింది. దీని కోసం కర్ణాటక క్యాంప్ రాజకీయాల ప్లాన్ లో టీకాంగ్రెస్ ఉన్నట్లుగా తెలుస్తోంది.

## మహిళలే.. ఓటింగ్ ..క్వీన్స్

**యదార్థవాది, మెదక్, 2 డిసెంబర్ :** శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ లో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలో గజ్వేల్ మినహా, మిగిలిన మూడు నియోజక వర్గాల్లో మహిళా ఓటర్లే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 1151 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 9,48,664 మంది ఓటర్లకు గానూ 7,87,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 1,60,758 మంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. పురుషులు 4,68,422 మంది ఓటర్లకు 3,92,014 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 76,408 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మహిళా ఓటర్లు 4,80,166 మంది ఓటర్లు ఉండగా 3,95,816 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 84,350 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. జిల్లాలో ఇతరులు 41 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరధిలో అత్యధికంగా దుబ్బాక నియోజకవర్గంలో ఓటింగ్ శాతం నమోదు కాగా, సిద్దిపేట నియోజక వర్గంలో తక్కువగా ఓటింగ్ శాతం నమోదైంది.సిద్దిపేట నియోజక వర్గంలో 2,33,733 మంది ఓటర్లు ఉండగా 1,78,420 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1,15. 346 మందికి 88,673 మంది, మహిళాలు 1,18,317 మందికి 89,710 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతరులు 70 మందికి గానూ 37 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గజ్వేల్ నియోజక వర్గంలో 2,74,654 మంది ఓటర్లు ఉండగా 2,31, 086 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 1,36,294 మందికి 1,15,892 మంది, మహిళలు 1,38,353 మందికి 1,15,191 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. హుస్నాబాద్ నియోజక వర్గంలో 2,42,177 మంది ఓటర్లకు గానూ 2,04,999 ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 1,19,761 మందికి 1,01,898 మంది, మహిళలు 1,22,412 మందికి 1,03,100 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుబ్బాక నియోజక వర్గంలో 1,98,100 మంది ఓటర్లకు గానూ 1,73,366 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 97,019 మందికి 85,551 మంది, మహిళలు 1,01,081 మందికి 87,815 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 4 నియోజక వర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీ చేయగా, వారి భవితవ్యం ప్రస్తుతం ఓట్ల రూపంలో ఈవీఎంలలో నిక్షిప్తమై ఇందూరు ఇంజనీరింగ్ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లకు చేరింది. డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుతో విజేతలెవరో తేలనుంది.

పెంపొందిస్తూ భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం కలిగించే జిల్లాస్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన డిసెంబర్ రెండవ వారంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రింద తెలియపరిచిన ప్రదర్శనలో నిర్వహించు అంశాల వారీగా విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన అంశము:; సమాజం కోసం శాస్త్ర సాంకేతిక విద్య

**ఉప అంశాలు::**

1. ఆరోగ్యం, 2. పర్యావరణహిత జీవన విధానం, 3. వ్యవసాయం, 4. కమ్యూనికేషన్ మరియు రవాణా, 5. గణన నైపుణ్యం. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల నుండి పైన తెలిపిన అంశాల నుండి ఉన్నత పాఠశాల నుండిఏవేని రెండు ప్రదర్శనలు ప్రాథమి కోన్నత పాఠశాల నుండి ఒక ప్రదర్శన తప్పకతీసు కురావాలని డి ఈ ఓ అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలోనే గత విద్యా సంవత్సరం ఎంపికైన 66 ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలు కూడా ప్రదర్శించవలనని డిఈఓ సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సెమినార్ ను కూడా నిర్వహిస్తారని



అన్నారు.

సెమినార్ అంశము:: ఆరోగ్య మరియు సుస్థిరమైన భూగ్రహం కోసం- చిరుధాన్యాలు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేటట్టు సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని టవనీ సూచించారు. మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలి ఆయన కోరారు.

## విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థుల భారీ ర్యాలీ

**యదార్థవాది, వికారాబాద్, 2 డిసెంబర్ :** చికిత్స ద్వారా హెచ్ఐవి ని కొంతమేరకు నియంత్రించవచ్చని, ఎయిడ్స్ కు అవగాహనే సరైన మందు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు వికారాబాద్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వికారాబాద్ జిల్లా శాఖ మరియు సత్య సాయి సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు ఏమాత్రం అధైర్య పడకుండా జీవితము సాగించవచ్చని, దీని నివారణకు పరిశోధనలు పురోగతి ఉన్నప్పటికిని నేటికీ సురక్షితమైన, శక్తివంతమైన టీకా అందుబాటులోనికి రాలేదని, అవగాహనే దీనికి సరైన మందు అని సాయి చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి సోకే మార్గాలు తెలుసుకుని జాగ్రత్త పడటం ద్వారా ప్రతి మనిషి తనను తాను కాపాడుకోవచ్చని, సురక్షితమైన లైంగిక సంపర్కము, కండోమ్ వాడకము ద్వారా దీనిని అడ్డుకోవచ్చని




వికారాబాద్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమమునకు వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, బసవరాజ్, కళాశాల సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రావి మొక్క నాటిన భద్రత దళ సభ్యుడు

**యదార్థవాది, నెక్కొండ, 2 డిసెంబర్ :** మండల కేంద్రంలోని అప్పల్ రావు పేట గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయం ఆవరణలో గుండ్రపల్లి గ్రామ నివాసి గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు స్థానిక గోపాలమిత్ర నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సరిహద్దు భద్రతా దళ దినోత్సవం సందర్భంగా అప్పల్ రావుపేట గ్రామనికి చెందిన ఆర్మీ జవాన్ కన్నెబోయిన కుమారస్వామి చేతుల మీదుగా "రావి మొక్క" నాటరు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సమ్మయ్య మాట్లాడుతూ మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులో పహారా సైనికులు అందరికీ పాదాభివందనాలు తెలిపారు.అనంతరం ఆర్మీ జవాన్ కుమారు మాట్లాడుతూ వృత్తి గోపాల మిత్రగా పశు వులను బాగోగులు చూడడం. ప్రవృత్తి వన ప్రేమికుడిగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ మొక్కలు నాటడం సంరక్షణ చేసి నీళ్లు పోసి మానవాళి జీవకోటి ప్రాణులకు కాలుష్యం నివారించడానికి చెట్లను పెంచడం దేశ సరిహద్దు రక్షణలో ఆర్మీ పోరాడుతుంటే చెట్లను



పెంచి మానవాళి మనుగడకు మూలాధారమైన విధంగా సామాజిక సేవ మహా అద్భుతమని సమ్మయ్యని అభినందించారు.

## డిసెంబర్ 8 కాని 9 కానీ ముహూర్తం

**యదార్థవాది, విశాఖపట్టణం, 2 డిసెంబర్ :** సీఎం రాక కోసం విశాఖ నగరం సిద్ధం అనే వార్తలు ఎప్పటికప్పుడు కొత్తగానే వినిపిస్తున్నాయి. మిషన్ విశాఖ ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడింది. విజయదశమికి ఖచ్చితంగా వచ్చుడే అంటూ సీఎం పేషీ నుంచి స్పష్టమైన ప్రకటన కూడా వచ్చింది. ముఖ్యమంత్రి కూడా సమాయత్తత ప్రకటించారు. కానీ.. తగిన రీతిలో ఏర్పాట్లు పూర్తి కాకపోవడంతో దశమి ముహూర్తం కూడా వాయిదా పడింది. విశాఖలో సీఎం క్యాంపాఫీసు నిర్మాణం అనే ప్రక్రియ కోసం ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటై.. యుద్ధప్రాతిపదికన యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఉత్తరాంధ్ర సమతుల్య అభివృద్ధి కోసం తరచూ విశాఖలో ముఖ్యమంత్రి పర్యటన ఉండవచ్చని, ఆయనతో పాటు మంత్రులు, సీనియర్ అధికారులు వైజాగ్ తీరంలో బస చేయాల్సి ఉంటుందని.. ఆ దిశగా కమిటీ కసరత్తు చేస్తోందని తాడేపల్లి నుంచి వార్తలొచ్చాయి. ఇటీవల అక్టోబర్1న మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు సమయంలో ముఖ్యమంత్రి కూడా ఛలో విశాఖపై క్లారిటీ ఇచ్చారు. విశాఖ టైప్2 సిటీ కనుక.. జరగాల్సినంతగా అభివృద్ధి జరగడం లేదని, తాను విశాఖకు వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని చెప్పారు సీఎం జగన్. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో విశాఖ క్యాంప్ ఆఫీసు గృహప్రవేశం వాయిదా పడుతూ వచ్చింది. ఇటు.. టూరిజం భవనాల మీద వివాదం మొదలైంది. రుషికొండ మీద భవనాలు నిర్మిస్తోంది టూరిజం శాఖ. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ? సీఎం నివాసం కోసం ఐదు ప్రాంతాల్ని సిఫార్సు చేసింది. భద్రతాపరంగా, నివాస యోగ్యత కలిగిన ప్రాంతంగా రుషికొండ అన్నిటికంటే బెటరని సూచించింది. టూరిజం శాఖక్కూడా ఈ మేరకు లేఖ రాసింది. విశాఖలో నాలుగు రోజులపాటు ఉండి ఉత్తరాంధ్ర పై సీఎం జగన్ సమీక్షించనున్నట్లు తెలుస్తోంది. అయితే అది ఉత్తరాంధ్ర పై ప్రేమ కాదని.. రూ. 500 కోట్ల రూపాయలతో ముచ్చటపడి కట్టించుకున్న ప్యాలెస్ లో నాలుగు రోజులు పాటు విడిపించేందుకేనని తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి దీనిపై ఎటువంటి ప్రకటన లేదు. అధికారికంగా చేయలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది. ఎందుకంటే అది నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణం. హైకోర్టులో కేసు కూడా నడుస్తోంది. అక్రమ కట్టడం అని తేల్చేసిన పరిస్థితి ఉంది. ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై కేంద్ర పర్యావరణ శాఖ.. రెండు, మూడు వారాల్లో రిపోర్టు ఇవ్వనుంది. రిషికొండలో నిర్మాణాల విషయంలో వైసీపీ సర్కార్ దాగుడుమూతల ఆట ఆడుతోంది. అక్కడ ఏ నిర్మాణం చేపడుతున్నారో చెప్పలేని స్థితిలో ఉండడం విశేషం. అన్ని రకాల పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా సి ఆర్ జెడ్ నిబంధనలకు గాలికి వదిలేసారు అన్న విమర్శలు ఉన్నాయి. ఈ భవనం కూల్చేయాలని కోర్టు ఆదేశించినా ఆశ్చర్యపోనవసరం లేదని న్యాయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇప్పటికే 500 కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేయడంతో.. ఏం చేస్తారన్న ఉత్కంఠ సర్వత్రా ఉంది. ఇప్పటికే ఈ నిర్మాణాల ప్రారంభం పూర్తయింది అన్న వార్త ఒకటి వినిపిస్తోంది.ఇటువంటి తరుణంలో సీఎం జగన్ ఆ భవనాల్లో కూర్చొని సమీక్ష చేస్తారని తెలియడం ఆసక్తి రేపుతోంది. కోర్టు ఇంకా స్పష్టతనివ్వకుండా.. ఆ భవనాల్లో ఎలా సమీక్షిస్తారు అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రాజ్యాంగాన్ని, చట్టాన్ని పాటించాల్సిన పాలకుడే నిబంధనలు పాటించకపోవడం ఏమిటన్న ప్రశ్న ఎదురవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉందని ప్రజావేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించిన జగన్.. నిబంధనలకు విరుద్ధమైన భవనాలు నిర్మించి.. అందులో నుంచి పాలన చేయాలనుకోవడం మాత్రం కొంచెం అతి అవుతుందిసూత్రప్రాయంగా అంగీకారం లభించింది.. జీవో రిలీజ్ కావడం ఒక్కటే మిగిలింది.అటు.. సీఎం క్యాంపాఫీసు నిర్మాణ పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఇంటీరియర్ వర్క్ ముగిసి? రెడీమేడ్ ఫర్నిచర్ బిగించడాన్ని వర్కవుట్ చేస్తున్నారు. ఒక్కసారి డేట్ ఫిక్స్ అయితే సీఎం నివాసం సంపూర్ణం అవుతుందంటోంది నిర్మాణ సంస్థ. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 8 లేదా 9న సీఎం గృహప్రవేశం చేస్తారని వార్తలు గుప్పుమన్నాయి. రేపోమాపో అధికారిక ప్రకటన వచ్చినా ఆశ్చర్యం లేదని టాక్ వినిపిస్తోంది.

**యదార్థవాది, డోన్, 2 డిసెంబర్ :** బడి మానేసి బయట తిరుగుతూ ఉన్న విద్యార్థులను జడ్పీ హై స్కూల్ లో సి ఆర్ పి వెంకటేశ్వరమ్మ చేర్పించారు, స్థానిక కొత్త పేట జడ్పీ హైస్కూల్ శనివారం ఉదయం బడి మానేసి డోన్ మండలం ఉడుములపాడు గ్రామం లో తిరుగుతూ ఉన్న వల్ల పాండు అనే అబ్బాయి, డోన్ పట్టణంలో నవీన్, చరణ్ బడి మానేసిన విద్యార్థులను కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో చేర్పించారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి హెడమాస్టర్ మాణిక్యం శెట్టి, సి ఆర్ పి వెంకటేశ్వరమ్మ, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు మృతదేహం కోసం ఎదురుచూపులు

**యదార్థవాది, కరీంనగర్, 2 డిసెంబర్ :** జీవనోపాధి కోసం అప్పులు చేసి అమెరికా వెళ్లిన తమ కుమారుడు మృత్యువాత పడగా తన పార్థివ దేహాన్ని తీసుకొచ్చేందుకు డబ్బులు లేని దిన స్థితిలో ఉన్న కుటుంబానికి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన వెలిచాల అనిల్ అనే యువకుడు తమ కుటుంబ పోషణ కోసం హోటల్ మేనేజ్మెంట్ ఉద్యోగం చేసేందుకు అమెరికాకు వెళ్లారు. తన చెల్లెలి వివాహం కోసం దాచిన డబ్బులు అనిల్ అమెరికా ప్రయాణానికి ఏర్పాటు చేసారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ, నాలుగు నెలల తరువాత అనిల్ ఉరి వేసుకుని మరణించాడు. అనిల్ మరణ వార్తతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబం అనిల్ మృతదేహం ఇండియాకు తీసుకొచ్చేందుకు నానాయాతన పడుతున్నారు. అనిల్ మృతదేహం తెచ్చేందుకు వారు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.

## కౌంటింగ్ కేంద్రాలలో 144 సెక్షన్

**యదార్థవాది, రాచకొండ, 2 డిసెంబర్ :** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా రేపు ఎల్బీనగర్ నియోజకవర్గం కి సంబంధించి ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మరియు ఈవీఎం, వివి ప్యాడ్స్ లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూం లని రాచకొండ సిపి చౌహా పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నాం. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. రాచకొండ పోలీస్ పరిధిలో నాలుగు పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయి భువనగిరి లో ఆరోరా ఇంజనీరింగ్ కాలేజ్, ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మేడ్చల్, ఉప్పల్ కూకట్పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను హోలీ మేరీ ఇంజనీరింగ్ కాలేజీలో, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ నియోజకవర్గం కేంద్రాలు సివిఆర్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాచకొండ సిపి జాయింట్ సీపీ భద్రత పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ర్యాలీలకు బాణ సంచాలకు అనుమతి లేదు ఆఫ్ కిలోమీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

## కింగ్ మేకర్ అవుతామంటున్న బీజేపీ

**యదార్థవాది,హైదరాబాద్, 2 డిసెంబర్ :** అసెంబ్లీ ఎన్నికల్లో 18 నుంచి 22 సీట్ల వరకు గెలుస్తామని బీజేపీ నేతలు ఆశాభావంతో ఉన్నారు. పార్టీ బలంగా ఉన్న ఉత్తర తెలంగాణ లోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో 10 నుంచి 12 సీట్లు గెలుస్తామని బీజేపీ నేతలు లెక్కలేసుకుంటున్నారు. అలాగే గ్రేటర్ పరిధిలో 4, రంగారెడ్డి, వరంగల్, మెదక్ జిల్లాల్లో ఒక్కొక్క సీటు గెలుపుపై ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కేంద్రంగా ఏపీ పోలీస్ వర్సెస్ తెలంగాణ పోలీస్ క్షేత్రస్థాయి సమాచారం, పార్టీ నాయకుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం బీజేపీ ముఖ్యనేతలు పార్టీ గెలిచే స్థానాలపై ఓ అంచనాకు వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బీజేపీ ముఖాముఖిగా పోటీపడుతున్న సీట్లతో పాటు, ఈ మూడుపార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొన్న నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల అనూహ్య ఫలితాలు వస్తాయని గట్టిగా నమ్ముతున్నారు. కనీసం 25 నుంచి 30 సీట్లలో గట్టి పోటీనివ్వడంతో పాటు, పార్టీ బలంగా ఉన్న చోట్ల ఓటింగ్ శాతం పెరగడం ద్వారా.. 15 నుంచి 20 శాతం దాకా బీజేపీ ఓటింగ్ శాతం నమోదు చేస్తుందని విశ్వసిస్తున్నారు. రేపు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడ్డాక వాస్తవ పరిస్థితిని బేరీజు వేయాల్సి ఉంటుందని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

## ఇంటిలిజెన్స్ అదుపులో నలుగురు మావోయిస్టులు

**యదార్థవాది, మంచిర్యాల, 2 డిసెంబర్ :** ఇందారం గ్రామ సమీపంలోని ఒకరి ఇంటిలో ఉన్న నలుగురు మావోయిస్టులను ఎస్ఐబి నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఆరునెలల నుంచి నలుగురు మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా నిఘా వర్గాలు గుర్తించాయి. శనివారం ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో వారు ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టాయి. నలుగురి వద్ద ఆయుధాలు ఉన్నావా,లేదా అనే విషయం ఇంకా నిఘా వర్గాలకు స్పష్టం కాలేదు. స్థానిక పోలీస్ బలగాలు కూడా ఆ ఇంటికి చేరుకుంటున్నాయి. నలుగురు మావోయిస్టులు లొంగిపోని నేపథ్యంలో ఎదురుకాల్పులు జరగడానికి కుడా పోలీసులు సిద్దపడ్డారు. పీఎల్జీయే జీ వారోత్సవాల నేపథ్యంలోనే మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోడానికే వచ్చినట్టు తెలుస్తోంది. స్థావరం పొందిన నలుగురు మావోయిస్టుల హోదా కూడా తెలియాల్సి ఉంది.

# ఎక్స్ ప్రెస్ లేకపోతే నేను లేను!



ఆ సినిమా విజయంతోనే తెలుగులో బిజీ అయింది. స్టార్ హీరోలతో అవకాశం అందుకో గలిగింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా ముందుకెళ్తుంది. రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ లో ఇప్పుడెంత? బిజీగా ఉందో తెలిసిందే. తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన అమ్మడు అటుపై హిందీ పరిశ్రమలో సక్సెస్ దిశగా అడుగులేస్తుంది. సరైన హిట్ పడకుండానే అమ్మడు వచ్చిన అవకాశాలతో బిజీ అవుతుంది. స్టార్ హీరో సరసన ఓ విజయం అందు కుంటే? రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. అమ్మడి కెరీర్ ఇలా ఇన్ని రకాలుగా బిల్డ్ చేయడానికి కారణం మాత్రం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్.

ఆ సినిమా విజయంతోనే తెలుగులో బిజీ అయింది. స్టార్ హీరోలతో అవకాశం అందుకో గలిగింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా ముందుకెళ్తుంది. తాజాగా వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ రిలీజ్ అయి పదేళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా ఈసినిమా విజయాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్ స్టాలో ఓ పోస్ట్ చేసింది. నా ప్రయాణంలో ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. ఈ సినిమా నాకు జీవితాన్ని ఇచ్చింది. ఇలాంటి ప్రత్యేకమైన చిత్రంలో నాకు అవకాశం ఇచ్చినందుకు చిత్ర బృందానికి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. తెలుగు ప్రేక్షకులు ఎంతో ప్రేమాభిమానలు చూపించిన కారణంగా ఈ స్థాయిలో ఉన్నాను అంది. వాస్తవానికి రకుల్ వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ కంటే ముందు కెరటం అనే ఓ సినిమాలో నటించింది. కానీ ఇది తమిళ్ ..తెలుగులో తెరకెక్కించారు. ఆ రకంగా తొలిసారి తెలుగు తెరపై ఎక్స్ ప్రెస్ కంటే ముందుగానే కనిపించింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఆ తర్వాత రెండేళ్ల గ్యాప్ అనంతరం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ లో ఛాన్స్ వచ్చింది. నటిగా తొలిసారి తెరకు పరిచయమైంది మాత్రం కన్నడ చిత్రం గిల్. శాండిల్ లో ఉడ్ లో ఇప్పటి వరకూ రకుల్ నటించిన అదే తొలి చిత్రం..చివరి చిత్రం కూడా. కోలీవుడ్..టాలీవుడ్లో ఛాన్సులు రావడంతో మళ్లీ అటువైపు చూడలేదు.

# వంగా - మహేష్.. యానిమల్ తప్పేమీ లేదు!






ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రతి సన్నివేశంలో కూడా సందీప్ తన మార్క్ మేకింగ్ ను చూపించాడు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకుంటున్న విషయం తెలిసిందే. నార్త్ ఇండస్ట్రీలోనే కాకుండా సౌత్ ఇండస్ట్రీలో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ అయితే వస్తోంది. ఒక విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు వస్తున్నా రెస్పాన్స్ చూస్తూ ఉంటే రాబోయే రోజుల్లో సందీప్ రేంజ్ మరొక లెవల్ కు పెరిగిపోయే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తోంది.

ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రతి సన్నివేశంలో కూడా సందీప్ తన మార్క్ మేకింగ్ ను చూపించాడు. ముఖ్యంగా కొన్ని బోల్డ్ సీన్స్ లో హీరో క్యారెక్టర్ ను హైలెట్ చేసిన విధానం కూడా అందరిని ఆశ్చర్యపరిచింది. ఇక ఆ పాత్రకు తగ్గట్టుగా కూడా రణబీర్ కపూర్ నటించిన విధానం నెక్స్ లెవెల్ అనే మాట వినిపిస్తోంది. అయితే ఇలాంటి సినిమాను మహేష్ ఎందుకు మిస్ చేసుకున్నాడు అనే అభిప్రాయాలు ఇంకా చాలానే వస్తున్నాయి.

ట్రైలర్ వచ్చినప్పుడే ఈ సినిమాకు ఏ స్థాయిలో బజ్ క్రియేట్ అయిందో ప్రత్యేకంగా చెప్పను అవసరం లేదు. అయితే మహేష్ ఈ సినిమా రిజెక్ట్ చేయడంలో తప్పేమీ కాదు అని చెప్పవచ్చు. దర్శకుడు సందీప్ మొదట అయితే మహేష్ కు యానిమల్ కదా చెప్పలేదు కానీ డెవిల్ అనే మరో కథ గురించి చెప్పాను అని అన్నాడు. అయితే ఇది మరీ అంత నమ్మేలా అయితే లేదు. ముందుగా సందీప్ యానిమాల్ కథను మహేష్ కు చెప్పినట్లు స్ట్రాంగ్ గా టాక్ అయితే వినిపించింది. నిజంగానే ఇలాంటి కథ వచ్చినప్పుడు మహేష్ నిరాకరించినప్పటికీ అతడి తప్పేమీ కాదు అని చెప్పవచ్చు. ఎందుకు అంటే రెండు బీర్ కపూర్ స్టార్ ఇమేజ్ తో ఎలాంటి ప్రయోగాలు అయినా చేయవచ్చు. ఇక ఇలాంటి వైలెంట్ కథలు కూడా అతనికి బాగా సెట్ అవుతాయి. అయితే ఇదే తరహాలో మహేష్ బాబుతో చేయిస్తే మాత్రం అంతగా సెట్ అవ్వదు అని చెప్పవచ్చు.

మహేష్ బాబుకు ఫ్యామిలీ ఆడియన్స్ లో అలాగే లేడీ ఫ్యాన్స్ కూడా చాలా ఎక్కువగా ఉన్నారు. అతను ఇలాంటి సినిమాలలో నటిస్తే ఆడియన్స్ పెద్దగా ఒప్పుకోకపోవచ్చు. అంతేకాకుండా యానిమల్ కథలో దర్శకుడు రియాలిటీ కి తగ్గట్టుగా కాస్త బూతు సైగలు బోల్డ్ రొమాంటిక్ సన్నివేశాలు హైలెట్ చేశాడు. హీరోయిన్ తో మాత్రమే కాకుండా మరొక అమ్మాయితో కూడా హీరో సినిమాలో శృంగారంలో పాల్గొనే సన్నివేశం కూడా చాలా బోల్డ్ గా ఉంటుంది. కొన్ని మాటలు కూడా సినిమాలో ఘాటుగా ఉన్నాయి. ఒక విధంగా రణబీర్ కపూర్ కి పర్ఫెక్ట్ గానే సెట్ అయ్యాయి కానీ మహేష్ లాంటి సాఫ్ట్ ఇమేజ్ ఉన్న హీరో ఇలాంటి సన్నివేశాలను నటిస్తే అంతగా సెట్ అవ్వదు అని చెప్పవచ్చు. ఏది ఏమైనా సందీప్ రెడ్డి అని అనుకున్నా పాత్రను రణబీర్ కపూర్ తో పర్ఫెక్ట్ గా చేయించాడు. అయితే మహేష్ బాబు లాంటి హీరో కూడా దీన్ని చేయకపోవడమే ఉత్తమం.

# మిర్రర్ అడ్డు పెట్టి ఈ సెటైర్లు ఏంటి నియా



తాజాగా మరోసారి సొగసరి ఇన్ స్టాలో చెలరేగింది. 'బిగ్ బాస్' ఫేం నియాశర్మ నెట్టింట సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటో షూట్లతో సెగలు పుట్టిస్తుంది. వృత్తి ధర్మాని అన్యాయం చేయకూడదంటూ వారంతంలో తప్పకుండా తన నుంచి కొన్ని సెన్సేషన్స్ ఉండేలా చూసుకుంటుంది. ఆ రకంగా అమ్మడు నిరంతరం యువత నోళ్లలో నానుతుంది. సినిమా ఛాన్సులు లేకపోయినా అంత ఫాలోయింగ్ ఎలా సాధ్యమైంది? అంటే కేవలం తనలో వ్యక్తిగత పెర్ఫార్మెన్స్ అన్నది కారణం.

తాజాగా మరోసారి సొగసరి ఇన్ స్టాలో చెలరేగింది. బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. తనదైన మార్క్ గ్లామర్ ఎలివేషన్ ఇస్తూ నాకెవ్వరు సాటి అనిపించింది. అమ్మడు ముస్తాబైన విధానం.. అప్పీరియన్స్ సంథింగ్ స్పెషల్ గా ఆకట్టుకుంటున్నాయి. ఎదురుగా అద్దం చూసుకుంటోన్న ఫోజులో? కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఈఫోటోపై నియా ఓ కామెంట్ పోస్ట్ చేసి అలెర్ట్ చేసింది. 'నేను వారి ఫిర్యాదుల కంటే అద్దం లో చూసుకోవడంపైనే దృష్టి పెట్టాను అని అర్థం వచ్చేలా రాసుకొచ్చింది. అంటే పరోక్షంగా తనపై వచ్చిన ఫిర్యాదులపై ఇలా ఘాటు రిప్లై ఇవ్వడం అన్న మాట. నియా అందాల్ని పొగిడేస్తూ కింద కామెంట్ బాక్సులో రకరకాల కామెంట్లు దర్శనమిస్తున్నాయి. కానీ నియా వాటిని చదవడం కన్నా..తన ముందున్న అద్దంలో అందాన్ని చూసుకోవడంలో బిజీ అయ్యాను అంటోంది. నియా కెరీర్ సంగతి చూస్తే! ఈ ఫాలోయింగ్ అంతా ఇన్ స్టాకే పరిమితం. నటిగా మాత్రం అమ్మడు ఇప్పటికీ బిజీ కాలేదు. హిందీలో రకరకాల షోలు చేయడం మినహా వెండి తెరపై అబ్బురు పరించింది లేదు. ఇక్కడ నియాకి ఇక్కడ టైమ్ కూడా సహకరిచడం లేదు. శక్తి వంచన లేకుండా సీరియస్ గా ప్రయత్నాలు చేస్తున్నా? పనవ్వడం లేదు. ట్యాలెంట్ ని ప్రూవ్ చేసుకునే సరైన అవకాశం రావడం లేదు.

# రెడ్ సారీలో పిచ్చెక్కించే అందం



బాలీవుడ్ లో ఎంఎస్ ధోని సినిమా తో నటిగా మంచి పేరు దక్కించుకుని అటు నుంచి బిజీ హీరోయిన్ గా మారిన ముద్దుగుమ్మ కియారా అద్వానీ. బాలీవుడ్ లో ఎంఎస్ ధోని సినిమా తో నటిగా మంచి పేరు దక్కించుకుని అటు నుంచి బిజీ హీరోయిన్ గా మారిన ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు తెలుగు లో భరత్ అనే నేను సినిమాలో మహేష్ బాబుకు జోడీగా, వినయ విధేయ రామ సినిమాలో రామ్ చరణ్ కి జోడీగా నటించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం గేమ్ చేంజర్ లో మరోసారి చరణ్ కి జోడీగా నటిస్తోంది.

ఇక బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడి జోరు మామూలుగా లేదు. ఇంత బిజీగా ఉండి కూడా కియారా అద్వానీ చాలా అందంగా కనిపిస్తూ, కుర్రకారుకు చెమటలు పట్టించే అందంగా స్కిన్ షో తో కవ్విస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి కియారా అద్వానీ తనదైన మార్క్ అందంను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. అసలే అందాల కియారా.. ఆపై రెడ్ సారీ కట్టి, నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో చేస్తే ఎంతటి వారు అయినా మతి పోయినట్లు బిత్తర చూపులు చూడాల్సిందే కదా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా కనిపిస్తుంది కనుకే ఇంత బిజీగా ఉందనే టాక్ నడుస్తోంది. ప్రస్తుతం కియారా అద్వానీ రామ్ చరణ్ గేమ్ చేంజర్ సినిమా తో పాటు మరో తెలుగు సినిమాలో నటించేందుకు కూడా ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. ఆ మరో తెలుగు సినిమా ఏంటి అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇక హిందీలో ఈ అమ్మడు వరుసగా సినిమాలతో బిజీగా దూసుకు పోతూనే ఉంది. హీరోయిన్ గా బిజీగా ఉన్నా కూడా ఆసక్తికొద్ది మ్యూజిక్ వీడియోలను కూడా చేస్తూ ఉంది.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.